పాత నగర పాలక సంస్థ కార్యాలయ భవనం కూల్చివేత

తిరుపతి కార్పొరేషన్, నవంబర్ 22, ప్రభాతవార్త తిరుపతి నగర పాలక సంస్థ పాత భవనం మంగళవారం సాయంత్రం కూల్చివేసారు. మేయర్ డా. శిరీష కూల్చివేతను దగ్గరుండి పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. మేయర్ శిరిషాతో పాటు స్మార్ట్ సిటీ జిఎం చంద్రమౌళి, డిఈ దేవిక తదితరులు ఉన్నారు.

తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

సింహవాహనంపై ఆదిలక్ష్మి అవతారంలో శ్రీపద్మావతిదేవి



సింహవాహనంపై విహరిస్తున్న పద్మావతిదేవి అమ్మవారు

వాహనసేవలో కళాబృందాలు

తిరుచానూరు, నవంబర్ 22 ప్రభాతవార్త: తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడవ రోజు మంగళవారం రాత్రి సింహవాహనంపై ఆదిలక్ష్మి అవతారంలో శ్రీ పద్మావతి అమ్మవారు భక్తులను కటాక్షించారు. అడుగడుగునా భక్తులు కర్పూర హారతులు సమర్పించి అమ్మవారిని సేవించుకున్నారు. ఈ వాహన సేవల్లో జీయ్యర్ స్వాములు, చంద్రగిరి ఎమ్మెల్యే, టిటిడి బోర్డు సభ్యుడు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి దంపతులు, బోర్డు సభ్యుడు పోకల అశోక్‌కుమార్ దంపతులు, జేఈఓ వీరబ్రహ్మం దంపతులు, ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం, ఆగమ సలహాదారు శ్రీనివాసాచార్యులు, విఎస్‌ఓలు మనోహర్, బాలిరెడ్డి, ఏఈఓ ప్రభాకర్‌రెడ్డి, ఏవిఎస్‌ఓ శైలేంద్రబాబు, ఆర్జితం ఇన్స్‌పెక్టర్ దాము, తదితరులు పాల్గొన్నారు.

గంగా హారతికి తరలిన భక్తజనం

పవిత్ర స్వర్ణముఖినదికి హారతులు ఇస్తున్న ఆలయ అర్చకులు

పునీతమైన నది దీపాల కాంతితో కళ కళ

శ్రీకాళహస్తి, నవంబర్ 22 ప్రభాతవార్త శ్రీకాళహస్తీశ్వరాలయం సారధ్యంలో శతాబ్దాల క్రితం నాటి 'స్వర్ణమ్మ నదీ హారతులకు' శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి పట్టుబట్టి రెండేళ్ళ క్రితం పున: ప్రారంభింపజేయగా ఆయన ప్రవేశ ఎపెట్టిన సేవను ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వ్యయప్రయాసలతో మంగళవారం విజయవంతం చేసారు. వారం రోజుల పాటు ఆయన ఈ కార్యక్రమాలు విజయవంతం చేయటానికి అధికారులను పరుగులు తీయించారు. శ్రీకాళహస్తి చరిత్రలో స్వర్ణాక్షరాలతో లిఖించదగ్గ అంశం. 15వ శతాబ్దంలో శ్రీకృష్ణదేవరాయలు విజయయాత్రలో భాగంగా ఇక్కడకు వచ్చిన స్వర్ణముఖి తల్లికి హారతులిచ్చినట్లు స్థానిక పూర్వీకులు చెబుతారు., అయితే ఈ కార్యక్రమాలకు ఇక్కడి ఆలయాధికారులు మంగళం పాడారు. అయితే ఈ అంశాన్ని తెలుసుకున్న శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి పట్టుబట్టి అమలు చేయించారు. దానితో పాటు స్వర్ణముఖి సొయగాల్ని జనానికి చూపటంలో ఆయన విజయవంతం అయ్యారు..గతంలో ఎందరో శాసనసభ్యులున్నా ఈ దిశగా ప్రయత్నించలేదు. మధుసూధనరెడ్డి ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల్లో స్వర్ణముఖి ప్రక్షాళన ఒకటి. అంజూరు తారక శ్రీనివాసులు వారం రోజుల పాటు నదీ ప్రక్షాళన పనులు చేయించారు. నదికి కొత్త సొయగాల్ని కల్పించారు.

కార్తీకదీపాలను నదిలో వదిలేందుకు వెళ్తున్న ఎంఎల్‌ఏ దంపతులు

భక్తి శ్రద్ధలతో హారతులు:

శ్రీకాళహస్తీశ్వరాలయం చేపట్టే కార్యక్రమాలకు భక్తులు, జనం నుంచి విశేష స్పందన వచ్చింది. దేవస్థానం నేతి దీపాల్ని భక్తులకు అందించారు. అలాగే ఉచిత ప్రసాదాల్ని అందించారు. శాసన సభ్యుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమాలను గతానుభవాలతో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అంతా తానై వ్యవహరించారు. వచ్చే అతిథుల ఏర్పాట్లు నుంచి మైకులు, వేదిక భద్రత అంతాతానై చూసుకున్నారు. రాత్రి ఏడు గంటల వరకు హారతులు ప్రారంభించారు. గతంలా కాకుండా ఈ ఏసారి సమయ పాలనకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారు. దాంతో జనం ఓ వైపు వేదపండితులు వేద మంత్రాల్ని పఠిస్తుండగానే భక్తులు, మహిళలు పక్కనే ఉన్న స్నాన ఘట్టాల మీద నుంచి దిగి దీపాల్ని వెలిగించి స్వర్ణముఖినదీమతల్లికి హారతులిచ్చారు. హారతుల కార్యక్రమాలకు బియ్యపు పవిత్రారెడ్డి, తిరుపతి ఎస్‌పి పరమేశ్వరరెడ్డి, పట్టణ ప్రముఖులు హాజరయ్యారు.

విశేష హారతులు:

గంగా హారతులకు సంబంధించి దేవస్థానం ముందుగా అమ్మవారిని విశేషంగా అలంకరించి స్వర్ణముఖినది వద్ద ఏర్పాటు చేసిన వేదిక వద్దకు చేర్చారు. ఆరు ఘాట్‌లను ఏర్పాటు చేశారు. మొదట శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి, ధర్మ కర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు జ్యోతి వెలిగించి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వేదపండితులచే వేదపఠనం జరిపారు. ధూపం, దీపం, రథ హారతి, చక్ర హారతి, ఏక హారతి, ద్వితీయ హారతి తృతీయ హారతి, చతుర్థ హారతి, పంచ హారతి, పంచబ్రహ్మ హారతి, కుంభహారతి, ఛత్రం, వింజామరం, ధామరము, ధ్వజము, దర్పణం, వేలాయుధం, కర్పూర హారతి, మంత్ర పుష్పం, కర్పూర కల శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈహారతుల్ని దర్శించుకొనుటకు భక్తులు తండోపతండాలుగా కదలి వచ్చారు. ఈవో వికెసాగర్‌బాబు దంపతులతో పాటు పలువురు భక్తులు స్వర్ణముఖినదిలో పవిత్ర కార్తీకదీపాలను వెలిగించారు. కార్యక్రమాలకు తిరుపతి ఎంపి డాక్టర్ గురుమూర్తి హాజరయ్యారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేయటానికి ఆలయ ఇఓ వికెసాగర్‌బాబు, ఇఇ గంగయ్య, డిఇఇ శ్రీనివాసులు రెడ్డి వారి సిబ్బంది హాజరయ్యారు. ఈ కార్యక్రమాల్లో హారతులను రాజేష్ గురుకుల్, సూరి గురుకుల్, నిరంజన్ గురుకుల్, రామనాధన్ గురుకుల్, కమల్ గురుకుల్ అందించారు. వేదపండితులు మారుతీశర్మ, నారాయణన్ గురుకుల్, ప్రభాకర్ శర్మ, అభిషేక్, విశ్వనాధ్‌భట్టు, వశిష్ట, శ్రీవాత్సవ, ఆంజనేయ అవధాని, హేమంతకుమార్ శర్మ, హేమంత కృష్ణమాచార్యలు, పౌరోహితులు అర్థగిరి స్వామి పాల్గొన్నారు.

తల్లీ, పురిటిబిడ్డ మృతిపై ఉన్నతాధికారుల విచారణ

మరో చిన్నారి సైతం మృతి.. సంఘటనపై తెదేపా అధినేత చంద్రబాబు తీవ్ర ఆగ్రహం !!

రామకుప్పం పిహెచ్‌సిలో విచారిస్తున్న డిప్యూటీ డిఎంహెచ్‌ఓ డా॥ హరినాథ్‌రెడ్డి

రామకుప్పం, నవంబర్ 22 ప్రభాతవార్త సకాలంలో వైద్య సేవలు అందక మండలంలోని రాజుపేట పంచాయతీకి యానాది కాలనీకి చెందిన కృష్ణవేణి, పురిటిబిడ్డ మృతి చెందిన విషయం విదితమే. ఈ సంఘటనపై మంగళ వారం డిప్యూటీ డిఎంహెచ్‌ఓ హరినాథ్‌రెడ్డి రామకుప్పం పిహెచ్‌సిలో విచారణ చేపట్టారు. ఆదివారం రాత్రి కృష్ణవేణి ఇద్దరు ఆడపిల్లలకు జన్మనిచ్చింది. స్థానికుల సమాచారం మేరకు ఎఎన్‌ఎం, ఆశ వర్కర్లు ఆమె ఇంటి వద్దకు వెళ్లి 108లో రామకుప్పం పిహెచ్‌సికి తరలించారు. అక్కడ రాత్రివేళ డాక్టరు లేకపోవడంతో ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం కుప్పం ఏరియా ఆస్పత్రికి తరలించారు. అయితే పరిస్థితి విషమించడంతో కృష్ణవేణి, ఓ ఆడబిడ్డ మృతి చెందారు. సకాలంలో వైద్య సేవలు అందక వీరు మృతి చెందినట్లు స్థానికులు విమర్శిస్తున్నారు. దీంతో జిల్లా వైద్యశాఖ ఉన్నతాధికారులు ఈసంఘటనపై విచారణ చేపట్టారు. అనంతరం డిప్యూటీ డిఎంహెచ్‌ఓ మాట్లాడుతూ కృష్ణవేణి గర్భవతిగా కార్డును నమోదు చేసుకోలేదని అలాగే ఆమెకు ఆధార్ కార్డుసైతం లేదన్నారు. ఆదివారం రాత్రి తీ వ్ర ఆయాసంతో ఆమె ఆస్పత్రికి రాగా నర్సు పరిశీలించి వైద్యుల సూచనలతో కుప్పం ఆస్పత్రికి రెఫర్ చేశారన్నారు. యానాది కుటుంబాల్లో పలువురికి ఆధార్‌కార్డులు ఉండవని వీటిపై ప్రజాప్రతినిధులు సహకరించి వారు ఆధార్‌కార్డులు పొందేలా చూడాలన్నారు. కాగా మంగళవారం కృష్ణవేణి జన్మనిచ్చిన మరో పురిటిబిడ్డ సైతం మృతి చెందింది. దీంతో యానాది కాలనీలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కాగా ఈ సంఘటనపై ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రజారోగ్యాన్ని పాడెక్కించారు : ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు

ఎపిలో ప్రజారోగ్యాన్ని ప్రభుత్వం పాడెక్కించిందని ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు ఆగ్రహం వ్యక్తం చేస్తూ తన సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేశారు. కుప్పంలో ఆస్పత్రులను నిర్వీ

విద్యాశాఖ పదోన్నతుల్లో అక్రమాలు

1ః2 నిష్పత్తిలో అభ్యర్థులను పిలవకుండా ఏకపక్షంగా నిర్ణయాలు

చిత్తూరు, నవంబర్ 22 ప్రభాతవార్త: జిల్లా విద్యాశాఖ పదోన్నతుల్లో భారీ అక్రమాలు చోటు చేసుకొంటున్నట్లు ఆరోపణలు గుప్పుమంటున్నాయి. విద్యాశాఖలో పదోన్నతుల కోసం 1ః2 నిష్పత్తిలో అభ్యర్థులను పిలిచి అర్హులైన వారికి పదోన్నతులు కల్పించడం అనవాయితీగా వస్తోంది. అయితే జిల్లా విద్యాశాఖ అధికారులు ఈ అనవాయితీకి తిలోదకాలు ఇచ్చి అడ్డగోలుగా పదోన్నతులు కల్పించడానికి ప్రయత్నిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. జిల్లా విద్యాశాఖలో ఖాళీగా వున్న రికార్డ్ అసిస్టెంట్ పోస్టులకు అటెండర్లకు పదోన్నతులు కల్పించి భర్తీ చేయాల్సి వుంది. జిల్లా విద్యాశాఖలో విధులు నిర్వర్తిస్తున్న కొంతమంది అటెండర్లు పదోన్నతులకు అర్హులైనప్పటికీ వారు పదోన్నతులు వద్దని జిల్లా విద్యాశాఖ అధికారులకు పలుమార్లు స్పష్టం చేస్తూ రాత పూర్వకంగా రాసి ఇచ్చినా మళ్ళీ మళ్ళీ వారినే పదోన్నతుల కోసం సర్టిఫికేట్ల వెరిఫికేషన్ కోసం రప్పిస్తుండటంతో వారు విధిలేక జిల్లా విద్యాశాఖ కార్యాలయంకు వచ్చి తమకు పదోన్నతులు వద్దని చెప్పి వెళ్ళాల్సిన పరిస్థితి నెలకొంది. జిల్లా విద్యాశాఖలో ఖాళీగా వున్న నాలుగు రికార్డ్ అసిస్టెంట్ పోస్టులను అర్హులైన సీనియర్ అటెండర్లకు పదోన్నతులు కల్పించాల్సి వుంది. ఈ మేరకు జిల్లా విద్యాశాఖ అధికారులు అర్హులైన 8 మంది అటెండర్లకు కాల్ లెటర్లు ఇచ్చి సర్టిఫికేట్ల వెరిఫికేషన్ కోసం పిలవాల్సి వుంది. అయితే జిల్లా విద్యాశాఖ కార్యాలయ అధికారులు మంగళవారం ముగ్గురు అటెండర్లకు రికార్డ్ అసిస్టెంట్లుగా పదోన్నతులు కల్పించడానికి సర్టిఫికేట్లు తీసుకొని వెరిఫికేషన్ కోసం జిల్లా విద్యాశాఖ కార్యాలయంకు రావాల్సిందిగా కాల్ లెటర్లు పంపినట్లు తెలిసింది. వచ్చిన ముగ్గురిలో ఇద్దరు అటెండర్లు తమకు పదోన్నతులు వద్దని ఇది వరకే రాత పూర్వకంగా రాసి ఇవ్వడం జరిగిందని అయినా తమకు పదోన్నతులు ఇస్తామని చెప్పి మళ్ళీ మళ్ళీ పిలుస్తుండటంతో ఇక్కడికి వచ్చి మళ్ళీ పదోన్నతులు వద్దని చెప్పి వెళ్ళాల్సిన పరిస్థితి నెలకొందని పేర్కొంటున్నారు. జిల్లా విద్యాశాఖలో ఖాళీగా వున్న రికార్డ్ అసిస్టెంట్ పోస్టులకు 1ః2 నిష్పత్తిలో అర్హులైన అటెండర్ అభ్యర్థులను పిలిచి వారి అంగీకారంతో పదోన్నతులు కల్పించాల్సి వుంది. అయితే జిల్లా విద్యాశాఖలో నాలుగు రికార్డ్ అసిస్టెంట్ పోసులు భర్తీ చేయాల్సి వుండగా మంగళవారం కేవలం ముగ్గురు సీనియర్ అటెండర్లను మాత్రమే సర్టిఫికేట్ల వెరిఫికేషన్‌కు పిలిచినట్లు తెలిసింది. ఇందులో ఇద్దరు ఇప్పటికే తమకు పదోన్నతులు వద్దని చెప్పి రాసి ఇచ్చివుండటంతో ఒక్కరికి మాత్రమే రికార్డ్ అసిస్టెంట్‌గా పదోన్నతి లభించనుంది.

ప్రతి మహిళ రక్షణ కోసం దిశా యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి

దిశా డిఎస్పీ రామరాజు, సైబర్ క్రైం సిఐ రామచంద్ర

తిరుపతి క్రైం, నవంబర్ 22, ప్రభాతవార్త ప్రతి మహిళ రక్షణ కోసం దిశా యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని దిశా డిఎస్పీ రామరాజు, సైబర్ క్రైం సిఐ రామచంద్రలు పేర్కొన్నారు. తిరుపతి జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా ఎస్పి పరమేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు దిశా డిఎస్పీ రామరాజు, సైబర్ క్రైం సిఐ రామచంద్ర రెడ్డి, బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఆన్‌లైన్ నేరాల పట్ల, దిశా యాప్ పై బ్యాంక్ ఉద్యోగులకు, మహిళా సంఘాల ఆర్‌పిలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ డైరెక్టర్ జ్యోతి, దిశా డిఎస్పీ రామరాజు, సైబర్ క్రైం సిఐ రామచంద్రలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆన్‌లైన్ మోసాలు ఏ విధంగా జరుగుతాయని, ఆన్‌లైన్ మోసాల బారిన పడకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలని అన్న అంశాలపై అవగాహన కల్పించారు. నేడు ఆన్‌లైన్ నేరాలు ఎక్కువయ్యాయని వాటి పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రధానంగా బ్యాంకు ఉద్యోగులు ఆన్‌లైన్ మోసాల పట్ల అవగాహన పెంచుకోవాలని చెప్పారు. అదే విధంగా మహిళా సంఘాల రిసోర్స్ పర్సన్ మహిళా సంఘాల సభ్యులు ఎక్కువగా బ్యాంక్‌లలో లావాదేవిలు నిర్వహిస్తూ వుంటారని వారు ఆన్‌లైన్ నేరాల పట్ల అవగాహన పెంచుకోవాలని అన్నారు. ప్రతి మహిళా కూడా తన రక్షిణ కోసం వారి సెల్ ఫోన్‌లో దిశ యాప్‌ను తప్పనిసరిగా డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. మహిళా సంఘాల ఆర్‌పిలు, బ్యాంకు ఉద్యోగులు పాల్గొన్నారు.

ఉష్ణోగ్రతలు 22/11/2022

- తిరుపతి 24 డిగ్రీలు
- చిత్తూరు 25 డిగ్రీలు
- మదనపల్లి 19 డిగ్రీలు
- శ్రీకాళహస్తి 24 డిగ్రీలు
- వెంకటగిరి 25 డిగ్రీలు
- గూడూరు 25 డిగ్రీలు

బంగారం ధరలు 22/11/2022

22 క్యారెట్స్ 1గ్రాము రూ. 4,905

24క్యారెట్స్ 1గ్రాము రూ.5,351

కోడిగ్రుడ్డు ధరలు 22/11/2022

కోడిగ్రుడ్డు :రూ.5.00

1 డజను: రూ.60.00

మళ్లీ ఏనుగుల దాడులు

సదుం, నవంబరు22ప్రభాతవార్త మండల పరిదిలో మళ్లీ ఏనుగుల దాడులు కొనసాగాయి. నిన్నటి దినం జోగివారిపల్లె పంచాయతీ పరిధిలో దాడులు చేయగా తాజాగా చెరకువారిపల్లె పంచాయతీ పరిదిలోని తోటలపై దాడులు చేశాయి. సోమవారం రాత్రి శీలయ్యగారిపల్లెకు చెందిన రైతులు భాస్కర, పీరుసాహెబ్, శేఖర్‌లకు చెందిన చెరకుతోటలు, వరిపంటలపై దాడి చేసి ధ్వంసం చేశాయి. దీనితో త్వరలో గానుగ ఆడాల్సిన చెరకు దెబ్బతినగా, కోతకు వచ్చిన వరిపంట నాశనం అయిందని రైతులు లబోదిబో మన్నారు. ఏనుగుల దాడుల నుంచి పంటలను రక్షించాలని రాత్రి పూట వెళ్లాలంటే భయపడుతున్నామని గ్రామస్థులు కోరుతున్నారు.

హమ్మయ్యా.. క్షేమంగా ఇరకందీవికి జాలర్లు

ఇరకం గ్రామస్థులతో మాట్లాడుతున్న సాగరమిత్ర సభ్యులు

4లో

పులికాట్ తీరంలో వేట లేకుండా నిలిచిన పడవలు

వాయుగుండంతో భయం భయం

- పులికాట్ సరస్సులో ఆగిన చేపల వేట
- రేవుల్లోనే పడవలు

తడ, నవంబర్ 22 ప్రభాతవార్త బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారుతుందన్న వాతావరణ హెచ్చరికలతో పులికాట్ తీరప్రాంతం భయాందోళనతో ఉంది. తిరుపతి జిల్లా పరిధిలో విస్తరించిన పులికాట్ సరస్సు దీవులు, జాలర్ల కుప్పాలలో పనులు మానుకున్నారు. అధికారులు కూడా ఈ గ్రామాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు. మంగళవారం మత్స్యశాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు, కుప్పాల జాలర్ల గురించి ఆరా తీశారు. ఇప్పటికే వేట మానుకొని వెనక్కి వచ్చిన జాలర్లు మళ్లీ పడవలు తీయవద్దని హెచ్చరికలు జారీ చేస్తున్నారు. సరస్సులో సోమవారం మధ్యాహ్నం ఒక పడవ మొరాయించి దిశ మారడంతో ఇరకం దీవి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మళ్లీ అటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. మత్స్యశాఖకు చెందిన సాగరమిత్రలు, గ్రామ మత్స్య సహాయకులు కుప్పాలకు వెళ్లి వారి బాగోగులు విచారించారు. తడ మండలం భీములవారిపాలెం, తడ పడవల రేవుల్లో ఇప్పటికే పడవలు నిలిచిపోయాయి. తడ మండల తహశీల్దార్ ఎస్.రామయ్య మండల పరిధిలోని లోతట్టు గ్రామాలకు వెళ్లి పరిశీలించారు. అనపగుంట, తడ ప్రాంతాల్లోని ఎస్టీ కాలనీలకు వెళ్లి తుపాను గాలులు ఎక్కువ తీస్తే పునరావాస కేంద్రాలకు రావాలని ఆదేశించారు. తడ హైస్కూల్, ఇతర చోట్ల పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేస్తామని, తుపాను ప్రభావం ఎదుర్కొనేందుకు తాము 24 గంటలూ అందుబాటులో ఉన్నామని తహశీల్దార్ తెలిపారు.

తిరుమలను వీడని పొగమంచు

తిరుమల, నవంబర్ 22ప్రభాతవార్తప్రతినిధి: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో రెండురోజులుగా తిరుమలలోచిరుజల్లులతో కూడిన వర్షం కురుస్తోంది. ఉదయం నుంచి అప్పుడప్పుడు చిరుజల్లులు పడుతున్నాయి. దీంతో కొండపై వాతావరణం మార్పుతో చలిగాలులు వీస్తున్నాయి. ఉష్ణోగ్రతలు కూడా 21డిగ్రీల సెంటిగ్రేడ్‌కు పడిపోయింది. ఎక్కువగా చలివాతావరణం నెలకొంది. గత రెండునెలలుగా అడపాదడపా కురుస్తున్న వర్షంతో తిరుమలకొండపై పూర్తిగా చలిగాలులు వీస్తున్నాయి. సాయంత్రం 3గంటలకే పొగమంచుతో కప్పేసింది. ఉదయం 10గంటల వరకు కూడా భక్తులు గదుల నుంచి బయటకు రావాలంటే ఒణుకుతున్నారు. తిరుమలలో విధులు నిర్వహించే ఉద్యోగులు, సిబ్బంది, భద్రత స్బింది రెయిన్‌కోట్స్, స్వెట్టర్‌లు ధరించి వస్తున్నారు. వాహన చోదకులు అవస్థలు పడుతున్నారు.

సచివాలయ సిబ్బంది పనితీరుపై ఎంపిపి ఆగ్రహం

పెద్దపంజాణి,నవంబర్ 22,ప్రభాతవార్త: మండలంలోని పెద్దకాపల్లె సచివాలయ సిబ్బంది పనితీరుపై ఎంపిపి రెడ్డెప్ప ఆగ్రహం వ్యక్తం చేశారు. పెద్దకాపల్లె సచివాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆ సమయంలో సచివాలయంలో సిబ్బంది లేకపోవడంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేస్తు ఎంపిడిఓ భాస్కర్‌కు సిబ్బంది పని తీరుపై ఫిర్యాదు చేశారు.అనంతరం రాయలపేటలో జరుగుతున్న నాడు నేడు పనులను పరిశీలించిన ఆయన నాడు నేడు పనులను సకాలంలో పూర్తి చేపట్టేలా సిబ్బంది చర్యలు తీసుకోవాలని సూచించారు.

పలమనేరులో నిషేధిత ప్లాస్టిక్ సీజ్ - జరిమానా

పలమనేరు,నవంబర్ 22,ప్రభాతవార్త: పట్టణంలో నిషేధిత ప్లాస్టిక్‌ను మంగళవారం మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ సీజ్ చేశారు.పట్టణంలో పలు దుకాణాలో ఆయనతో సచివాలయ,మున్సిపల్ సిబ్బంది దాడులు నిర్వహించారు.ఈ క్రమంలో ఓ దుకాణంలో నిషేధిత ప్లాస్టీక్‌ను గుర్తించి సీజ్ చేయడంతో పాటు దుకాణ నిర్వహకులకు రూ.5వేలు జరిమాన వేయడం జరిగింది.

వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు మంజూరు

తవణంపల్లె, నవంబర్ 22 ప్రభాతవార్త: పైపల్లె సబ్ డివిజన్‌లో 228 కొత్త వ్యవసాయ విద్యుత్ కనెక్షన్‌లు మంజూరైనట్లు పైతపల్లె ఏడీఈ సుబ్రమణ్యం తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పైపల్లె సబ్‌స్టేషన్ పరిధిలో 170 కనెక్షన్‌లు, అరగొండ సబ్‌స్టేషన్ పరిధిలో 58 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్‌లు మంజూరైనట్లు తెలిపారు. విద్యుత్ కనెక్షన్‌లు కావలసిన రైతులు తమకు ధరఖాస్తు చేసుకుంటే పరిశీలించి వెంటనే మంజూరు చేస్తామని తెలిపారు.

ద్రవిడ వర్సిటీలో పిజి కన్నడ..తమిళ కోర్సులకు దరఖాస్తులు

కుప్పం, నవంబర్ 22 ప్రభాతవార్త

ద్రవిడ వర్సిటీలో 2022-23సం॥కు గాను ఎం.ఎ.కన్నడ, తమిళకోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు రిజిస్ట్రార్ డా॥ వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. ఈనెల 30వతేది లోగా అభ్యర్థులు వర్సిటీ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. కర్ణాటక, తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి రాష్ట్రాలకు సంబంధించి పదిశాతం సీట్లు రిజర్వేషన్ కల్పించడం జరుగుతుందన్నారు. అలాగే సెల్ఫ్‌ఫైనాన్స్ కోర్సుల్లో భాగంగా పిజి డిప్లమో, సర్టిఫికెట్ కోర్సులకు సైతం దరఖాస్తులు చేసుకోవాలన్నారు. వివరాలకు 8331039620నెంబరును సంప్రదించాలని కోరారు.

తెదేపా నేత మృతి.. చంద్రబాబు సంతాపం

కుప్పంరూరల్, నవంబర్ 22 ప్రభాతవార్త

కుప్పం కొత్తపేటకు చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత తవమణి మృతి చెందారు. ఈయన మృతి పట్ల తెదేపా అధినేత చంద్రబాబునాయుడు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతికలగాలని ఆకుటుంబం త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

మినీలారీ..టెంపోడ్రైవర్ యూనియన్ ఏర్పాటు

కుప్పంరూరల్, నవంబర్ 22 ప్రభాతవార్త

కుప్పం పట్టణంలో నూతనంగా మినీ లారీ, టెంపో డ్రైవర్ యూనియన్‌ను ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా యూనియన్ అధ్యక్షుడిగా సంతోష్‌ను ఎన్నుకున్నారు. అనంతరం కుప్పం పట్టణంలో మినీ లారీ, టెంపోలతో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. తమయూనియన్‌లో ఇప్పటికే 200మంది సభ్యత్వం పొందారన్నారు. యూనియన్ పరిధిలోని కార్మికుల సమస్యల పరిష్కారంకు కృషి చేస్తామన్నారు.

ముగ్గురు జూదరుల అరెస్టు

కల్లూరు,నవంబరు 22ప్రభాతవార్త

పులిచెర్ల మండలం పాత పేట వద్ద జూదమాడుతున్న ముగ్గురిని అరెస్టు చేసినట్లు కల్లూరు ఎస్సై రవిప్రకాష్‌రెడ్డి తెలిపారు. వారికి రాబడిన సమాచారం మేరకు దాడులు చేసి వారి వద్దనుంచి రూ.3060లను స్వాదీనం చేసుకుని వారిని అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు.

రైతులకు రాయితీతో డ్రిప్ పరికరాలు పంపిణీ

శాంతిపురం, నవంబర్ 22 ప్రభాతవార్త

మండలంలోని కడపల్లి పంచాయతీ కదిరి ఓబనపల్లిలో రైతులకు ఉద్యానవన శాఖ ద్వారా రాయితీతో డ్రిప్ పరికరాలను సర్పంచ్ చిన్నపాపమ్మ, ఆర్‌బికె అధికారి నవీన్‌కుమార్, హెచ్ఓ డింపు ప్రియ, హెచ్ఎఎ మనోజ్‌కుమార్, ఎంపిటిసి ఉమాదేవి పంపిణీ చేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ డ్రిప్, స్ప్రింక్లర్ పరికరాలు రైతులకు రాయితీతో అందిస్తున్నట్లు తెలిపారు. పరికరాలు అవసరమైన రైతులు తమ పరిధిలో ఉన్న రైతు భరోసా కేంద్రాల్లో పాసు పుస్తకం, ఆధార్‌కార్డు, బోరు సర్వేసు, ఫోన్ నెంబరు తదితర వివరాలు అందించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కోరారు. ఐదు ఎకరాలు లోబడి ఉన్న వారికి 90శాతం రాయితీ అందించడం జరుగుతుందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వివరాలకు రైతు భరోసా కేంద్రాల్లో సంప్రదించాలని కోరారు.

పక్కాగా పన్నుల వసూళ్ళు : మున్సిపల్ కమిషనర్ అరుణ

చిత్తూరు, నవంబర్ 22 ప్రభాతవార్త:

చిత్తూరు నగర పాలక సంస్థకు ఆదాయం లభించే పన్నులను పక్కాగా వసూలు చేయాలని కమీషనర్ డాక్టర్ జె.అరుణ వార్డు కార్యదర్శులను ఆదేశించారు. మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం కమీషనర్ డాక్టర్ జె.అరుణ వార్డు అడ్మిన్ కార్యదర్శులు, ప్రణాళిక కార్యదర్శులు, ప్రణాళిక, రెవెన్యూ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కమీషనర్ మాట్లాడుతూ ఆస్తి పన్ను మదింపు విషయంలో అక్రమాలు జరిగితే సహించేది లేదని స్పష్టం చేశారు. సమావేశంలో మున్సిపల్ రెవెన్యూ, ప్రణాళిక విభాగం అధికారులు పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశంలో విద్యుత్ ఏఇపై సర్పంచ్ ధ్వజం

గంగవరం, నవంబరు 22, ప్రభాతవార్త :

మీలాంటి బాధ్యత రహితమైన అధికారుల వలనే రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని విద్యుత్ ఎఇ ప్రసాద్‌పై మామిడుగు సర్పంచ్ భాస్కర్‌రెడ్డి తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి నీరుగట్టి వెంకటరమణ ఆధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు.అయితే ప్రతి నెలల చేపట్టే సమావేశంలా ఈ నెల సైతం తూతూ మంత్రంగా సభను పూర్తి చేశారు.ప్రజాప్రతి నిధులు సైతంతత పూర్తి స్థాయిలో హాజరుకాకపోవడం, అంతకు మించి పలు శాఖల అధికారులు సమావేశానికి హాజరుకాకపోవడం కొసమెరుపు. విద్యుత్ శాఖ ఎఇపై మామిడుగు సర్పంచ్ బాస్కర్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని అందుకోసం రూ.1.80 లక్షలు నగదును కూడా సదరు అధికారులకు చెల్లించినా తనకు ఇంత వరకు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయలేదన్నారు. ఇలా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉన్నత అధికారుల దృష్టికి ఫిర్యాదు చేయాల్సి వస్తుందని పలువురు సభ్యులు హెచ్చరించారు.

ఆ దళిత ఎంపిపికి అడుగడుగునా అవమానమే..!

మంగళవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి నీరుగట్టి వెంకటరమణ అధ్యక్షతన జరగాల్సిన సమావేశం ఖాళీ కుర్చీలే అధ్యక్షత వహించాయి.సమావేశానికి జిల్లా పరిషత్ చైర్మన్,నియోజకవర్గ ఎమ్మెల్యేలు హాజరు అవుతారని వారి ఇద్దరికి వేదికపై మధ్యలో అధికారులు రెండు అతిథి కుర్చీలను ఏర్పాటు చేశారు.అధ్యక్షత వహించిన దళిత ఎంపిపికి మాత్రం వేదిక చివరన కుర్చీ ఓ సాధారణ కుర్చీ ఏర్పాటు చేయడం పలు విమర్శలకు దారి తీసింది.సదరు ఎంపిపి మాత్రం వారు సూచించిన కుర్చీలో కుర్చోని నోరుమెదపక సమావేశం ముగింపు వరకు ఉత్సవ విగ్రహంలా ఉండిపోవాల్సి వచ్చింది. ఈ విషయమై ఎంపిడిఓ శివప్రసాద్‌ను వివరణ కోరగా ... మొదటి నుండి ఎంపిపి విషయంలో నాయకులు ఎలాంటి సూచనలు చేస్తున్నారో ఆప్రకారం నేను వ్యవహరిస్తున్నాను అని తెలపడం గమనార్హం.

పశువుల్లో సోకే వ్యాధుల పట్ల అప్రమత్తంగా వుండాలి : పవన్‌కుమార్

చౌడేపల్లి, నవంబర్ 22 ప్రభాతవార్త

పశుల్లో సోకే వ్యాధుల పట్ల అప్రమత్తంగా వుండాలని పశువైద్యాధికారి పవన్‌కుమార్ అన్నారు. మండలంలోని శెట్టిపేట పంచాయతీ అజ్జపల్లిలో స్కైఇసి ఫార్మీసూటికల్స్ సౌజన్యంతో ఉచిత పశువైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసారు. వ్యవసాయం జూదంలా మారిన ప్రస్తుత సమయంలో రైతులు పాడి పరిశ్రమపై ఆధారపడుతున్నారనీ, కాలానుగుణంగా పశువులకు సోకే వ్యాధులపట్ల అప్రమత్తంగా వుండాలన్నారు. జీర్ణో, గర్భకోశ వ్యాధులపట్ల రైతులకుఅవగాహన కల్పించారు. పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

భక్తులతో స్నేహభావంగా మెలగాలి : మిద్దింటి

బోయకొండ(చౌడేపల్లి), నవంబర్ 22 ప్రభాతవార్త

శక్తిక్షేత్రం బోయకొండ గంగమ్మ దర్శనార్థం వచ్చే భక్తుల పట్ల అధికార, సిబ్బంది స్నేహభావంతో మెలగాలని ఆలయ ఛైర్మన్ మిద్దింటి శంకరనారాయణ అన్నారు. ఆలయంలో పనిచేసే అధికార, అర్చక, సిబ్బందికి ఆయన గుర్తింపుకార్డులను పంపిణీ చేసారు. వేలాదిగా తరలివచ్చే యాత్రీకులకు వసతి, సౌకర్యాలను కల్పించాలన్నారు. దురుసుగా వ్యవహరిస్తే శాఖాపరమైన చర్యలుంటాయని హెచ్చరించారు. ఇఓ చంద్రమౌళి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

రూ.40 లక్షలతో మినరల్ వాటర్ ప్లాంట్లు ఏర్పాటు

-పైమాఘం సుగుణాకర్‌రెడ్డి

తవణంపల్లె, నవంబర్ 22 ప్రభాతవార్త: పూతలపట్టు నియోజకవర్గ ప్రజల సౌకర్యార్థం నియోజకవర్గ పరిధిలోని మండలాల్లో సుమారు 40 లక్షల రూపాయల వ్యయంతో 11 మినరల్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేసినట్లు ప్రముఖ పారిశ్రామికవేత్త, అర్గగిరి శ్రీవీరాంజనేయస్వామి దేవస్థానం మాజీ ఛైర్మన్ పైమాఘం సుగుణాకర్‌రెడ్డి తెలిపారు. పూతలపట్టు నియోజకవర్గ పరిధిలో త్రాగునీరు ద్వారా వచ్చే అంటు వ్యాధులను నివారించడంతో భాగంగా ప్రజలకు సురక్షితమైన త్రాగునీటిని అందించేందుకు పలు గ్రామాల్లో సుమారు 40 లక్షల రూపాయల తన స్వంత నిధులతో మినరల్ వాటర్ ప్లాంట్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సోమవారం మండలంలో ఏర్పాటు చేస్తున్న మినరల్ వాటర్ ప్లాంట్ పనులను పరిశీలించారు. ఒకో 2 ప్లాంట్‌ను సుమారు 4 లోల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

పక్కాగా పారిశుధ్యం పనులు : డిపిఓ లక్ష్మీ

యాదమరి, నవంబర్ 22 ప్రభాతవార్త: యాదమరి గ్రామ పంచాయతీ పరిధిలో పక్కాగా పారిశుధ్య పనులు చేపట్టి ఇళ్ళ నుండి సేకరించిన చెత్తను సంపద కేంద్రంకు తరలించి సంపదను సృష్టించాలని జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ ఆదేశించారు. యాదమరి గ్రామ సచివాలయంను మంగళవారం డిపిఓ లక్ష్మీ అకస్మికంగా తనిఖీ చేశారు. ఆమె సిబ్బందితో మాట్లాడుతూ గ్రామం నుండి తడి, పొడి చెత్తలను వేరువేరుగా సేకరించి సంపద కేంద్రంకు తరలించి ఎరువును తయారు చేయాలన్నారు. ఈ సందర్భంగా ఆమె ఎంపిడిఓ కార్యాలయంకు సమీపంలో వున్న చెత్త సంపద తయారీ కేంద్రంను తనిఖీ చేసి పంచాయతీ కార్యదర్శులు గజేంద్ర, అంజూన్‌లు, పారిశుధ్య సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు.

చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

సెలవుపై వెళ్లిన రామకుప్పం పిహెచ్‌సి వైద్యులు

రామకుప్పం, నవంబర్ 22 ప్రభాతవార్త

రామకుప్పం పిహెచ్‌సిలో విధులు నిర్వహిస్తున్న వైద్యులు బాలాజీ, జగదీష్‌లు సెలవుపెట్టి వెళ్లిపోయినట్లు తెలిసింది. గతంలో ఇక్కడ డా॥ నేత్ర ఇన్‌చార్జ్‌గా ఉండగా డా॥ బాలాజీని నియమించారు. అనంతరం ఫ్యామిలీ ఫిజీషియన్‌గా డా॥ జగదీష్‌ను ఇటీవలే నియమించారు. ఈ నేపథ్యంలో ఇటీవల వైద్యాధికారులకు పరోక్ష విమర్శలు ఎదురుకావడంతో ఇక్కడ పనిచేయడం ఇష్టం లేక వీరు సెలవుపై వెళ్లిపోయినట్లు సమాచారం. మంగళవారం మరో వైద్యాధికారి విధుల్లో చేరారు.

పిల్లల చదువుకు ఫోటోగ్రాఫర్ ఆర్థికసాయం

కుప్పం, నవంబర్ 22 ప్రభాతవార్త

తండ్రిని కోల్పోయిన ఇద్దరు పిల్లల చదువులకు ఆర్థిక సాయం చేయాలని సామాజిక మాధ్యమాల్లో తెలుసుకున్న ఓ యువఫోటోగ్రాఫర్ పొరుగు జిల్లాకు వెళ్లి ఆ కుటుంబానికి తనవంతు ఆర్థికసాయం అందించి శభాష్ అన్పించుకున్నాడు. కుప్పం పట్టణంకు చెందిన దాము ఫోటో స్టూడియో నిర్వహిస్తున్నాడు. ఈనేపథ్యంలో అనంతపురం జిల్లా నార్పల మండలం వెంకటాపురం గ్రామంలో ఇద్దరు పిల్లలు తండ్రిని కోల్పోయిన విషయం సామాజిక మాధ్యమాల్లో తెలుసుకుని మంగళవారం తానే నేరుగా వెంకటాపురంకు వెళ్లి పిల్లల చదువుకు తనవంతు సాయంగా పదివేల రూపాయలను అందించాడు. దీంతో అతన్ని గ్రామస్తులు అభినందించారు.

అవార్డు గ్రహీత అపోలో ఛైర్మన్ ప్రతాప్ సి రెడ్డికి ఘన సన్మానం

తవణంపల్లె, నవంబర్ 22 ప్రభాతవార్త:

వైద్యరంగంలో ఎన్నో విప్లవాత్మకమైన మార్పులను తీసుకువచ్చి విశిష్ట సేవలందించినందుకు రాష్ట్ర ప్రభుత్వం నుండి వైఎస్సార్ లైఫ్ టైం అచీవ్‌మెంట్ అవార్డు అందుకున్న అపోలో హాస్పిటల్స్ ఛైర్మన్ పద్మభూషణ్ డాక్టర్ ప్రతాప్‌సి.రెడ్డిని మంగళవారం అరగొండ శ్రీకోదండ రామాలయంలో స్థానిక మాజీ సర్పంచ్, మండల వైకాపా నాయకురాలు ఎ.రాజేశ్వరమ్మ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.అవార్డు అందుకుని స్వగ్రామం అరగొండకు విచ్చేసిన డాక్టర్ ప్రతాప్ సి.రెడ్డి దంపతులను రాజేశ్వరమ్మ ఆధ్వర్యంలో గ్రామస్థులు ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. రాజేశ్వరమ్మ మాట్లాడుతూ ప్రతాప్.సి.రెడ్డికి అరుదైన వెఎస్సార్ లైఫ్ టైం అచీవ్‌మెంట్ అవార్డు దక్కడం అరగొండ ప్రాంతానికే గర్వకారణమన్నారు. స్థానికుల అభ్యర్థన మేరకు శిథిలావస్థలో వున్న శ్రీచౌడేశ్వరి దేవి ఆలయం, శ్రీముత్యాలమ్మ ఆలయాల పునర్నిర్మాణానికి హామీ ఇచ్చినట్లు తెలిపారు. సన్మాన కార్యక్రమంలో అపోలో హాస్పిటల్స్ వైస్ ఛైర్మన్ ప్రతారెడ్డి, చిత్తూరు అపోలో మెడికల్ కాలేజి ఇన్‌చార్జి నరేష్‌కుమార్‌రెడ్డి, స్థానిక నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

కర్నాటక మద్యం స్వాధీనం - ఒకరి అరెస్టు

బంగారుపాళ్యం, నవంబర్ 22 ప్రభాతవార్త:

మండలంలోని కీరమంద గ్రామంలో కర్నాటక మద్యం విక్రయిస్తున్న రవి(35)ను బంగారుపాళ్యం పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. సమాచారం మేరకు గ్రామంలో పోలీసులు దాడి చేయ గా కర్నాటక మద్యం టెట్రా ప్యాకెట్లు విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్టు చేశారు. పట్టుబడిన రవి నుండి టెట్రా మద్యం ప్యాకెట్లు స్వాధీనంచేసుకొని అరెస్టు చేసి కోర్టుకు హాజరుపరచినట్లు ఎస్ఐ మల్లికార్జునరెడ్డి తెలిపారు.

మొగిలీశ్వరాలయ ఆలయంలో భుక్తి హక్కుల వేలం

బంగారుపాళ్యం, నవంబర్ 22 ప్రభాతవార్త:

స్వయంభూ శ్రీ మొగిలీశ్వరాలయ పరిధిలో గల భుక్తి హక్కుల వేలం డిసెంబర్ 3వ తేదీ శనివారం ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు ధర్మకర్త విజయకుమార్, ఇఓ మునిరాజులు తెలిపారు. పార్కింగ్ గేటు రుసుము, పూజా సామాగ్రి అమ్ముకొనే హక్కు, పాదరక్షలు భద్రపరిచే హక్కు, కొబ్బరి చిప్పలు పొగుచేసుకొనే హక్కు, తలనీలాలు పోగు చేసుకొనే హక్కుతో పాటు తాత్కాలిక 10 షాపు గదులకు వేలం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. వేలం పాటలో పాల్గొనేవారు వెయ్యి రూపాయలు డిపాజిట్ చెల్లించాలని, తలనీలాలు వేలం పాడేవారు పది వేల రూపాయలు డిపాజిట్ చెల్లించాలని ఇఓ పేర్కొన్నారు. ఇతర వివరాలకు ఆలయంలో అధికారులను సంప్రదించాలని తెలిపారు.

గుండెపోటుతో రామకుప్పం ఎంఇఒ మృతి

రామకుప్పం, నవంబర్ 22 ప్రభాతవార్త

రామకుప్పం మండల విద్యాశాఖాధికారి మోహన్‌రెడ్డి గుండెపోటుతో మృతి చెందారు. ఈయన కుప్పం బాలుర హైస్కూల్‌లో ఇదివరకు హెచ్ఎంగా పనిచేసి మూడు నెలల క్రితం రామకుప్పం ఎంఇఒగా బాధ్యతలు చేపట్టారు. ఈయన తన స్వగ్రామమైన చంద్రగిరి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతుండగా గుండెపోటు రావడంతో మృతి చెందినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. ఈయన మృతి పట్ల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు సంతాపం వ్యక్తం చేశారు.

గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

కార్గో సేవలతో ఆర్టీసీకి ఆదాయం

కోట,నవంబర్ 22 ప్రభాతవార్త

కార్గో సేవలతో ఆర్టీసీకి బాగా ఆదాయం వస్తుందని కార్గో కమర్షియల్ ఆఫీర్ సుబ్బారావు అన్నారు. మంగళవారం కోట ఆర్టీసీ బస్టాండులో ఉన్న కార్గో పాయింట్‌ను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో 11 డిపోలు ఉన్నాయని అన్నీ డిపోల పరిధిలో కార్గో ఎజెంటన్లను నియమిస్తున్నామని పేర్కొ న్నారు. తిరుపతి జిల్లాలో కార్గో సేవలను వలన ప్రతి రోజు రూ3.50 లక్షల ఆధాయం వస్తుందని, చి త్తూరు జిల్లాలో రూ 1.80 లక్షల ఆధాయం వస్తుందని పేర్కొన్నారు. అన్ని డిపోలో కంటే వాకాడు డిపో నుంచి కార్గోకు తక్కవ అదాయం వస్తుందన్నారు.అనంతరం వాకాడు ఆర్టీసీ డిపో మేనేజర్ మధ శేఖర్ రెడ్డి మట్లాడుతూ కోట ఆర్టీసీ బస్టాండులో ప్రయాణీలకు మేరుగైన మౌలిక వసతులు కల్పిసా్తమన్నారు. సినియర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కృష్ణమ్మ, కంట్రోలర్ ,జార్జీ,తదితరులు ఉన్నారు.

సేవా రంగంలో యువత ముందుండాలి

కోట,నవంబర్ 22 ప్రభాతవార్త

ప్రజలకు సేవ చేసే గుణం అందరికి రాదని కొందరికి వస్తుందని, సేవ రంగంలో యువత భాగస్యామ్యం కావాలని జిల్లా యువత్ ఆఫీసర్ మహేంద్రరెడ్డి పిలుపునిచ్చారు. మంగళ వారం స్థానిక బిసి గురుకులంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విపత్తు సమయంలో యువత ఏలా స్పందిచాలో వివరించారు. వాలింటర్లు సేవ గుణంతో పని చేయాలన్నారు.సేవ రంగంలో ఉన్న తృప్తి దేనిలో ఉండదన్నారు. కొవిడ్ సమయంలో యువత స్వచ్ఛందగా మాస్కులు, అనేక మంది ఆహారం ,శానిటైజర్లు మాస్కులు, పపంపిణీ చేశారని ఆయన గుర్తు చేశారు. వరదలు, సమయంలో యువత కు ఏలా ముందుకు వేళ్లాలో దిశ , నిర్దేశం చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కోట యూత్ ప్రెసిడెంట్ నికేస్ పరుశేరాం, నేహ్రూ కేంద్ర వాలంటర్ సలవాడిసోనియో,విద్యార్థులు పాల్గొన్నారు.

అన్నదాతల్లో తుపాను బెంగ

కోట, నవంబర్ 22 ప్రభాతవార్త

అన్నదాతల్లో తుపాను బెంగ వెంటాడుతోంది. పదేళ్ల క్రితం అప్పటి వాతావరణ పరిస్థితులను గమనిస్తే ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో వర్షాలు కురిసేవి. ఆ తర్వాత పెద్దగా ఉండేది కాదు. రైతులు ఎలాంటి వర్షాల భయం లేకుండా రబీ సీజన్ కింద పంటలు సాగు చేసుకునే వారు. ఇటీవల కాలంలో పరిస్థితులు మారాయి. నవంబర్ నెలలోనే అత్యధిక వర్షపాతం నమోదవుతోంది. రెండు మూడు వారాల్లో అల్పపీడనం ఏర్పడటం, ఆ తర్వాత తుపానుగా మారి భారీవర్షాలు కురుస్తున్నాయి. ఈ కారణంగా రైతులు ఆరుగాలం శ్రమించి సాగు చేసిన పంట నష్టపోతున్నారు. గత ఏడాది నవంబర్ 18న బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారింది. పుదుచ్చేరి-చెన్నై మధ్య తీరం దాటింది. ఆ సమయంలో జిల్లాలో రెండురోజుల పాటు ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు కురిశాయి. జిల్లా వ్యాప్తంగా 40వేల ఎకరాల్లో సాగు చేసిన వేరుశనగ, వరి పంటలు దెబ్బతిన్నాయి. వాతావరణాన్ని నమ్ముకుంటూ రైతులు ఆరుగాలం శ్రమించి పంటలు పండిస్తారు. ఇప్పుడు అదే వాతావరణం వారి పాలిట శాపంగా మారుతోంది. అందిన కాడికి అప్పులు చేసి సాగు చేసిన పంటలకు భారీ వర్షాల రూపంలో నష్టం వాటిల్లుతోంది. దీంతో పెట్టిన పెట్టుబడులు చేతికందక అన్నదాతల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారుతోంది. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని నవంబర్ నెల అంటేనే హడలిపోతున్నారు. చిన్న సన్నకారు రైతులైతే నవంబర్ నెలలో వర్షాల ధాటికి శనగ సాగుకు జంకుతున్నారు.

ఈ ఏడాది అదే పరిస్థితి నెలకొంది. బంగాళాఖాతంలో వాయుగుండం స్థిరంగా ఉండటంతో పాటు చెన్నైకి తూర్పు ఆగ్నేయంగా కేంద్రీకృతమై ఉంది. తమిళనాడు, దక్షిణ కోస్తాంధ్ర తీరాల వైపు కదులుతూ రానున్న 48 గంటల్లో భారీ వర్షాలు కురవవచ్చని రాష్ట్ర విపత్తుల సంస్థ ఇప్పటికే ప్రకటించింది. ఈ ప్రభావంతో గత రెండురోజుల నుంచి ఆకాశం మేఘావృతమై తేలికపాటి జల్లులు పడుతున్నాయి. దీంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. సూర్యుడు కూడా కనిపించకపోవడంతో పాటు చలిగాలుల తీవ్ర పెరిగింది.

ఆధార్ అప్‌డేట్ కేంద్రాన్ని కొత్తపాలెంలో ఏర్పాటు చేయాలి

కోట, నవంబర్ 22 ప్రభాతవార్త

ప్రభుత్వం ఆధార్‌కార్డులను అప్‌డేట్ చేసుకోవాలని చెప్పడంతో కోట మండల అధికారులు కొత్తపట్నం, సిద్ధవరం, కోట సచివాలయాల్లో ఏర్పాటు చేశారు. అయితే అధికారులు ఎలా ఏర్పాటు చేశారో అర్థంకాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కోట మండలం నెల్లూరుపల్లి కొత్తపాలెం గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు నేదురుమల్లి ప్రసేన్‌రెడ్డి అన్నారు. ఆయన మంగళవారం విలేఖరులతో మాట్లాడుతూ అధికారులు ఒక విధానాన్ని అమలు చేసే ముందు మండలంలో జనాభా ప్రాతిపదికన గ్రామాలను ఎంపిక చేసుకుంటే బాగుంటుందని సూచించారు. మండలంలో కోట తర్వాత అత్యధిక జనాభా కలిగిన నెల్లూరు పల్లి కొత్తపాలెం, చెందోడు, గూడలి గ్రామాలు ఉన్నాయన్నారు. ఈ గ్రామాల్లో ఆధార్ అప్‌డేట్ కేంద్రాలు ఏర్పాటు చేసి ఉంటే ప్రజలు ఈ రోజు అవస్థలు పడే వారు కాదన్నారు. జిల్లా అధికారులు జోక్యం చేసుకొని ఆయా గ్రామాల్లో ఆధార్ అప్‌డేట్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఇదే విషయమై కోట ఎంపిడిఓ భవానిని 'ప్రభాతవార్త' వివరణ కోరగా, సిద్ధవరం, కోట, వంజివాక గ్రామాల్లో సచివాలయ సిబ్బంది శిక్షణకు ఎంపికయ్యారని తెలిపారు. కొత్తపాలెం గ్రామంలో అసలు సిగ్నల్ పనిచేయదని తెలిపారు.

దోపిడి కేసుల దర్యాప్తు వేగవంతం చేయండి

దొరవారిసత్రం, నవంబర్ 22

దొరవారిసత్రం పోలీసుస్టేషన్ పరిధిలో జరిగిన వివిధ దోపిడీ కేసులపై సీఐ సోమయ్య వేగంగా దర్యాప్తు చేస్తున్నారు. ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉన్న పలు కేసులను పరిష్కరించేందుకు సీఐ సోమయ్య ప్రత్యేక బృందంతో దర్యాప్తు ప్రారంభించారు. ఈ క్రమంలో మినమనమూడి, బూదూరు, తుంగమడుగు తదితర గ్రామాల్లో సీఐ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు సమాచారం.

విజయసాయిరెడ్డిని కలిసిన పేర్నాటి

కోట,నవంబర్22 ప్రభాతవార్త

రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డిని విజయవాడలో మంగళవారం తూర్పురాయలసీమ పట్టభద్రుల వైకాపా అభ్యర్థి పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. తూర్పురాయలసీమ పట్టభద్రుల ఎన్నికలకు సంబందించి సుధ్దీరంగా వారి ఇద్దరి మధ్య చర్చ జరిగింది. అంతక ముందు తిరుపతి తిరుమల దేవస్థాన చైర్మెన్ వై.వి సుబ్బారెడ్డిని శ్యామ్ ప్రసాద్‌రెడ్డి కలిశారు.అనతరం కాంట్రాక్ట్ లెక్చరర్ల సమస్యలను శ్యామ్ ప్రసాద్ రెడ్డి ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణరెడ్డి దృష్టికి తీసుకుపోయారు. గత 20 సంవత్సరాలుగా ప్రభుత్వం జూనియర్, డిగ్రీ కళాశాలలో తాము పనిచేస్తున్నారని తమను క్రమ బద్ధీకరణ చేయాలని వారు కోరారు. సమస్యను సి

తిరుపతి డివిజన్

కార్తీక సోమవారాల ప్రత్యేక ప్యాకేజీతో పర్యాటకశాఖకు రూ.2లక్షల పైనే ఆదాయం

తిరుపతి,నవంబర్ 22ప్రభాతవార్త:పవిత్రమైన కార్తీకమాసంలో నాలుగు సోమవారాలు శివభక్తులైన తిరుపతి, చిత్తూరు జిల్లాల ప్రజలకు శ్రీశైలం, మహానంది ఆలయాల సందర్శన కల్పించడంతో పర్యాటక శాఖకు 2లక్షల రూపాయలపైనే ఆదాయం చేకూరిందని పర్యాటకాభివృద్ధి సంస్థ తిరుపతి డిఎం యం.గిరిధర్‌రెడ్డి తెలిపారు. ఈ ప్రత్యేక ప్యాకేజీ టూర్‌లో ప్రయాణించిన యాత్రికులు పర్యాటక శాఖ ఏర్పాట్లు, సౌకర్యాలు కల్పనపై ఆనందం వ్యక్తం చేశారు. భక్తులు, ప్రజల కోరిక మేరకు ఇకపై ప్రతినెలా ప్రత్యేక ప్యాకేజీ టూర్లను తక్కువ ధరలో నడపడం జరుగుతుందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డిఎం యం.గిరిధర్‌రెడ్డి కోరారు. గత ఆదివారం రాత్రి తిరుపతి నుంచి వెళ్ళిన యాత్రికులకు సోమవారం శ్రీశైలం, మహానంది ఆలయాల దర్శనం చేయించి మంగళవారం ఉదయం తీసుకురావడం జరిగిందన్నారు.

సంక్షేమం వసతిగృహాల్లో కనిపించని సంక్షేమం : టిఎన్ఎస్ఎఫ్

శ్రీకాళహస్తిరూరల్, నవంబర్ 22 ప్రభాతవార్త : సంక్షేమ వసతిగృహాల్లో సంక్షేమం కనిపించడం లేదని తెలుగు నాడు విద్యార్థి సమాఖ్య టిఎన్ఎస్ఎఫ్ తలపెట్టిన సంక్షేమ హాస్టళ్ళలో పోరు బాట కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలోని ఏర్పేడు మండలంలోని పాపానాయుడుపేట పంచాయతీలో స్థానిక వెనుక బడిన తరగతులకు సంబందించిన ఎస్టీ హాస్టల్‌ను తిరుపతి టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు కొట్టే హేమంత్ రాయల్ పరిశీలించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం క్షేత్రస్థాయిలో హాస్టల్‌ను పరిశీలించి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. తెలుగుదేశంపార్టీ అధికారంలో ఉన్నపుడు బిసిల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ అభివృద్ధి పథంలో ముందుకు వెళ్ళేవని, నాడు తెలుగుదేశంపార్టీ అధికారంలో ఉన్నపుడు దివంగతనేత మాజీ మంత్రి స్వర్గీయ బొజ్జల గోపాలకృష్ణారెడ్డి హయాంలో సంక్షేమ వసతిగృహాల్లో వసతిగృహాల విద్యార్థులకోసం విక్రతమాల వద్ద 10 ఎకరాల స్థలాన్ని కేటాయించడం జరిగిందని గుర్తుచేశారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బిసి హాస్టల్ భవన నిర్మాణ ఊసేలేదన్నారు. కార్యక్రమంలోనియోజకవర్గ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు కోబాకు.లక్ష్మణ్, తిరుపతి నియోజకవర్గ పార్లమెంటు అధ్యక్షులు వెంకటేష్, ప్రధాన కార్యదర్శి పి.హేమంత్, పార్టీ నాయకులు రవికుమార్, శ్రీనివాసులు, బుల్లప్ప, కిట్టప్ప తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చు

తొట్టంబేడు, నవంబర్ 22 ప్రభాతవార్త : విద్యతోనే ఉన్నతశిఖరాలకు చేరుకోవచ్చని తొట్టంబేడు వైకాపా నాయకుడు కె.భరత్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని రామచంద్రాపురం గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు కాఫీరైటింగ్ పుస్తకాలు, అవరమైన విద్యాసామగ్రిని అందించారు. ఈసందర్భంగా భరత్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులుచదువుతో పాటు చేతిరాతలో కూడా నైపుణ్యత ఉండాలన్నారు. మంచి పుస్తకం మంచినేస్తం వంటిదని ప్రతి ఒక్కరు పుస్తకాలు చదవడం అలవరచుకోవాలన్నారు. కార్యక్రమంలో షబ్బీర్‌బాష, విజయ్, రమేష్, వెంకటేష్, గోవిందు, శివ, భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

అర్బన్ ఎస్ఐ సంజీవకుమార్ బదిలీ

శ్రీకాళహస్తి, నవంబర్ 22 ప్రభాతవార్త : శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో సుదీర్ఘకాలం ఎస్ఐగా పనిచేసి తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న అర్బన్ ఎస్ఐ సంజీవకుమార్ తిరుపతి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయ్యారు. శ్రీకాళహస్తి పట్టణంలో జరిగే మహాశివ రాత్రి, ఆడికృత్తిక, ధర్మరాజుల స్వామి ఉత్సవాలు, ఇక పలు కార్యక్ర మాల్లో ఎంతో అనుభవం ఉన్న ఎస్ఐ సంజీవకుమార్ తనదైనశైలిలో వ్యవహరించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఉన్నతాధికారులు సూచనలు తూచ తప్పక పాటిస్తూ ముందుకుసాగారు. తొలిసారిగా సంజీవకుమార్ ఇక్కడ టుటౌన్ ఎస్ఐగా పనిచేశారు. అయితే బదిలీల్లో భాగంగా తిరుపతి ట్రాఫిక్ ఎస్ఐగా సంజీవకుమార్‌ను బదిలీచేశారు.

అన్నదానానికి రూ.లక్ష విరాళం

శ్రీకాళహస్తి, నవంబర్ 22 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వర స్వామివారి దేవస్థానంలో మంగళవారం విశాఖపట్నం వాస్తవ్యులు గంపహరి రూ.1,08, 888లక్షలు వారి కుటుంబసభ్యుల పేరిట శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానం పాలకమండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులుకు అందించారు. ఈసందర్భంగా దాతలకు ప్రత్యేకంగా స్వామిఅమ్మవార్ల దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందించి శేషవస్త్రాలతో సత్కరించారు. కార్యక్రమంలో బోర్డు సభ్యులు సాధనమున్నా, మరియు ఆలయాధికారులు పాల్గొన్నారు.

ద్విచక్రవాహనం ఢీకొని మహిళ మృతి

పుత్తూరురూరల్, నవంబరు 22 ప్రభాతవార్త: ద్విచక్రవాహనం ఢీకొని ఓ మహిళ మృతి చెందిన సంఘటన పుత్తూరు మండలం సిరుగురాజుపాళెం వద్ద మంగళవారం సాయంత్రం జరిగింది. పోలీసుల కథనం మేరకు తడుకు పంచాయతీ ఎగువగూళూరు దళితవాడ గ్రామానికి చెందిన వసంతమ్మ(56) ఇంటికి వెళ్లేందుకు సిరుగురాజుపాళెం వద్ద రోడ్డు దాటుతుండగా తిరుపతి వైపు వెళుతున్న ద్విచక్ర వాహనం అదుపు తప్పి ఢీకొంది. ప్రమాదంలో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పుత్తూరు ప్రభుత్వాస్పత్రికి తరలించి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పందులు కనబడితే చర్యలు

శ్రీకాళహస్తి,నవంబర్ 22 ప్రభాతవార్త బి శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో ఈ నెల 23 తేది నుంచి ఎక్కడ పందులు కనబడినా పెంపకం దారులకు కఠిన శిక్ష ఉంటుందని మున్సిపల్ కమిషనర్ బి.బాలాజి నాయక్ అన్నారు. శ్రీకాళహస్తి పరిసరాల్లో డిసెంబర్ వరకు వర్షాలు కురుస్తాయని అయితే ముందుజాగ్రత్త చర్యలుగా ప్రజారోగ్యానికి ప్రాధాన్యత ఇస్తున్నామని ఆయన వివరించారు.పట్టణంలోని ఎస్‌డికె నగర్, ప్రభుత్వాసుపత్రి రోడ్డు, పలు ముస్లిం పాళెంలలో పందుల సంచారం కనబడుతుందన్నారు.దీని వల్ల ప్రజలు రోగాల బారిన పడుతున్నట్లు ఫిర్యాదులు అందుతున్నాయని కమిషనర్ వివరించారు.ఈ నెల 24 నుంచి ఎక్కడ పందులు కనబడినా పెంపకం దారులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. పెంపకం దారులు తమ పందులను పట్టణానికి పది కిలో మీటర్లదూరంలో తరలించుకోవాలని సూచించరు.పట్టణ ప్రజలకు అంటువ్యాధులు ప్రబల కుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కమిషనర్ బాలాజి నాయక్ కోరారు.

వక్ఫ్‌బోర్డు ఛైర్మన్‌గా సిరాజ్‌బాషా

శ్రీకాళహస్తి, నవంబర్ 22 ప్రభాతవార్త వక్ఫ్‌బోర్డు ఛైర్మన్‌గా పట్టణానికి చెందిన వైకాపా నాయకుడు షేక్.సిరాజ్‌బాషాను తిరుపతి జిల్లా వక్ఫ్‌బోర్డు ఛైర్మన్‌గా నియమిస్తూ రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి ఎల్.అబ్దుల్ ఖదీర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఉపాధ్యక్షుడుగా సయ్యద్ అబ్దుల్ గఫూర్, కార్యదర్శిగా షేక్ అబ్దుల్ లతీఫ్, సభ్యులుగా షేక్ అబ్దుల్ రహమాన్, మొహమ్మద్ నిశాంత్ సుల్తాన్, ఎస్‌కె.మస్తాన్, షేక్.అబ్దుల్, కరీముల్లావల్లి, షేక్ మొహమ్మద్ షరీఫ్‌లను నియమిస్తూ ఉత్తర్వులు జారీచేశారు.ఈ సందర్భంగా నూతన వక్ఫ్‌బోర్డు అధ్యక్షుడు సిరాజ్‌ను పలువురు అభినందించారు.

సచివాలయ వ్యవస్థలో తొలి కారుణ్య నియామకం వసంతాభాయ్

తిరుపతి కార్పొరేషన్, నవంబర్ 22 ప్రభాతవార్త : తిరుపతి జీవకోన సచివాలయంలో ఎడ్యుకేషన్ సెక్రటరీగా పని చేస్తూ ఏప్రిల్ నెలలో మృతి చెందిన మోహన్ నాయక్ స్థానంలోనే కారుణ్య నియామకం క్రింద ఆయన భార్య వసంతబాయ్‌కి అదే సచివాలయంలో అడ్మిన్ సెక్రటరీగా ప్రభుత్వం నియమించడం జరిగింది. కృతజ్ఞతగా తిరుపతి మున్సిపల్‌కార్పొరేషన్ కమిషనర్ అనుపమ అంజలిని కలిసి అమె ధన్యవాదాలు తెలియజేసారు. రాష్ట్ర సచివాలయ చరిత్రలో కారుణ్య నియామకం క్రింద తిరుపతి సచివాలయంలో ఉద్యోగం పొందడం మొట్టమొదటి వ్యక్తిగా వసంతాభాయ్ నిలిచింది. తనకు కప్పడానికి తీసుకొచ్చిన శాలువను తీసుకుని ఆమెకే కప్పి అభినందనలు తెలియజేసారు. మరోసారి ఆమె ఎమ్మెల్యే భూమనకు, మేయర్ శిరీషకు, కమిషనర్ అనుపమ అంజలి, అదనపు కమిషనర్ సునీత, సూపర్డెంట్ పి. రవి, ఆర్ఐ నవీన్‌లకు ఆమె ప్రత్యేక ధన్యావాదాలు తెలియజేసారు.

ఎంఈవోకు డిడివో బాధ్యతలు..సత్కరించిన నాయకులు

శ్రీకాళహస్తి, నవంబర్ 22 ప్రభాతవార్త : శ్రీకాళహస్తి ఏపిటిఎఫ్ పట్టణశాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఎంఈవో భువనేశ్వరిని యూనియన్ నాయకులు మంగళవారం ఘనంగా సత్కరించారు. మున్సిపల్ కమిషనర్ పరిధిలోని అధికారాలను ఎంఈవోకు, డీడీవో బాధ్యతలను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇక నుంచి మున్సిపల్ ఉపాధ్యాయుల జీతాలు, సెలవులు, ఆర్థిక వ్యవహారాలన్నీ ఎంఈవో నేతృత్వంలోనే జరుగుతాయి. ఈసందర్భంగా ఎంఈవో కార్యాలయంలో ఏపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ దావాలజయరాం ఆధ్వర్యంలో పూలమాల, దుశ్శాలువతో సత్కరించి మెమెంటోను అందించారు. కార్యక్రమంలో ఏపిటిఎఫ్ అర్బన్‌శాఖ అధ్యక్షులు వెంకటాద్రి, కార్యదర్శి సురేష్‌బాబు, ప్రధానోపాధ్యాయులు అక్తర్ ఆలీఖాన్, మధు, భాస్కర్, గజేంద్ర, ఉపాధ్యాయులు గోపాల్, ప్రసాద్, ప్రసాద్‌బాబు, కరుణప్రసాద్, మస్తాన్, నజీర్బాన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు డిఆర్‌డిఎ ఆధ్వర్యంలో జాబ్ మేళా!

తిరుపతి ప్రెస్‌క్లబ్,నవంబర్ 22 ప్రభాతవార్త: నేడు బుధవారం ఉదయం 9 నుండి మద్యాహ్నం 2 గంటల వరకు తిరుపతి మున్సిపల్ ఆఫీస్ సమీపంలోని ఖజానా జ్యువలరీస్ నందు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ(డిఆర్‌డిఎ) ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ యువకులకు జాబ్ మేళా కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆ సంస్థ జిల్లా పథక సంచాలకులు జ్యోతి మంగళవారం ఓ ప్రకటనలో తెలియచేశారు.ఖజానా జ్యువలరీస్ నందు సేల్స్ ఎక్జిక్యూటవ్, క్యాషియర్ పోస్టులు 50 వరకు ఖాళీలున్నాయన్నారు.ఈ పోస్టులకు 18 నుండి 30 ఏళ్ల వయస్సు లోపు ఉండి,ఇంటర్,డిగ్రీ,ఎంబిఏ ఉత్తీర్ణత అయిన వారు అర్హులన్నారు. సదావకాశాన్ని జిల్లాలోని యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆమె కోరారు.

నిబంధనల ప్రకారమే సిజిఆర్ఎఫ్ ఛైర్ పర్సన్ నియామకం

తిరుపతి ప్రెస్‌క్లబ్,నవంబర్ 22 ప్రభాతవార్త: ఏపిఎస్‌పిడిసిఎల్‌లో నిబంధనల మేరకే కన్స్యూమర్ గ్రీవెన్సెస్ రిడ్రెస్సల్ ఫోరమ్(సిజిఆర్ఎఫ్) ఛైర్ పర్సన్ నియామకాన్ని చేపడుతున్నట్లు సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోషరావు మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.“మనోడికే ఇచ్చేద్దాం ఛాన్స్” అనే శీర్షికలతో ఓ ప్రముఖ తెలుగు దినపత్రికలో ప్రచురితమైన కథనంపై ఆయన స్పందించారు. ఏపిఎస్‌పిడిసిఎల్‌లో ఛైర్ పర్సన్ నియామకానికి సంబంధించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి(ఏపిఇఆర్‌సి) జారీ చేసిన నియమ నిబంధనల ప్రకారమే మొదటగా ఈ ఏడాది ఆగస్టు 21న అన్ని దినపత్రకల్లో ప్రచురితమైందన్నారు.అయితే అభ్యర్థుల నుంచి స్పందన కొరవడడంతో మళ్లీ ఈనెల 26వ తేదీ వరకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉందన్నారు.“మనోడి”కి ఉపాది కలిగించేందుకు ఏపిఎస్‌పిడిసిఎల్ హడావుడి చేస్తోందని చెప్పడంలో వాస్తవం లేదని ఆయన ఖండించారు.

కన్నవారినే గెంటేసిన కుమారుడు!

చంద్రగిరి, నవంబర్ 22 ప్రభాతవార్త: నానాటికీ కనుమరుగవుతున్న మానవత్వపు ఛాయలతో సమాజం కంటతడిపెడుతున్నది. మండల పరిధిలోని కొటాల గ్రామంలో కన్నవారిని ఇంట్లో నుండి గెంటేసిన కుమారుడి ఉదంతం మంగళవారం వెలుగుచూసింది. బాధిత తల్లిదండ్రులు నాగభూషణమ్మ, చెంగల్రాయులు ఫిర్యాదు మేరకు.. ఇద్దరు కుమారులలో పెద్దకుమారుడు యోగానంద బ్యాంకులో ఉద్యోగం చేస్తున్నాడు. చిన్న కుమారుడు నెల్లూరులో వుంటున్నాడు. కొటాలలోని తమ ఇంటిపై లోన్ తీసుకోవాలని నమ్మించి తల్లిదండ్రులచే సంతకాలు చేయించుకున్న యోగానంద ఇంటిని తన భార్య విశ్వేశ్వరి పేరిట రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు. అయినప్పటికీ తల్లిదండ్రులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తూ నానామాటలతో చిత్రహింసలు పెట్టేవారు. సోమవారం రాత్రి తల్లిదండ్రులను ఇంటి నుండి గెంటివేసి తాళం వేసుకున్నారు. ఇది గమనించిన గ్రామస్థులు చేరదీశారు. మంగళవారం ఉదయం చంద్రగిరి పోలీస్ స్టేషన్‌కు చేరుకుని బోరున విలపిస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

గ్రామీణ ఆరోగ్య శిక్షణా కేంద్రం ఆకస్మిక తనిఖీ

రికార్డుల నిర్వహణపై ఎస్వీఎంసి ప్రిన్సిపాల్ సంతృప్తి

చంద్రగిరి, నవంబర్ 22 ప్రభాతవార్త: చంద్రగిరి గ్రామీణ ఆరోగ్య శిక్షణా కేంద్రాన్ని (ఆర్‌హెచ్‌టిసి) మంగళవారం తిరుపతి ఎస్వీ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన వైద్య సిబ్బందితో సమావేశమై రోగుల రాకపై ఆరాతీశారు. వైద్య సిబ్బంది హాజరు, వైద్య విద్యార్థుల పనితీరుపై హెల్త్ ఆఫీసర్ యుంధర్‌ను అడిగితెలుసుకున్నారు రికార్డులను పరిశీలించిన ఆయన నిర్వహణ పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎంసి పిఆర్ఓ వీరకిరణ్, డాక్టర్లు శశికళ, డాక్టర్ కాజల్ ఆనంద్, డాక్టర్ సౌమ్యప్రియ, తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రతతో పరిపూర్ణ ఆరోగ్యం

బిజెపి రాష్ట్ర నాయకురాలు తేజావతి

చంద్రగిరి, నవంబర్ 22 ప్రభాతవార్త: వ్యక్తిగత పరిశుభ్రతతోనే పరిపూర్ణ ఆరోగ్యం లభించగలదని బిజెపి మహిళా మోర్చా సోషల్ మీడియా రాష్ట్ర కో ఆర్డినేటర్ తేజావతి అన్నారు. స్థానిక బాలికల సంక్షేమ వసతి గృహంలోని విద్యార్థినులకు మంగళవారం మన సంస్కృతి సేవా ట్రస్ట్ వ్యవస్థాక అధ్యక్షుడు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు కాయం హరినాథ రెడ్డి ఆధ్వర్యంలో శానిటరీ నాప్‌కిన్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వ్యక్తిగత ఆరోగ్యంపై ఆమె మాట్లాడుతూ క్రమశిక్షణ కలిగిన విద్యాభ్యాసంతో ఉజ్వల భవిష్యత్ లభించగలదన్నారు. నెలసరి రోజుల్లో పాత పద్ధతులకు స్వస్తి పలకాలన్నారు. హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ క్రమశిక్షణ, పట్టుదల వున్నట్లయితే తల్లిదండ్రుల ఆకాంక్షలు నెరవేర్చగలరన్నారు. సమాజంలోని దురాగతాలపై భయపడక ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ గౌరవ సభ్యులు జయరామ్, సేవా కార్యక్రమాలకు సహకరిస్తున్న మహేష్, సుప్రియ, ఎస్సీ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ తులసి, పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చట్టరీత్యానేరం

-ఎస్‌బిసిసి జిల్లా కో ఆర్డినేటర్ కిషోర్

రామచంద్రాపురం, నవంబర్ 22 ప్రభాతవార్త: బాల్య వివాహాలు చట్టరీత్యానేరమని ఎస్‌బిసిసి జిల్లా కో ఆర్డినేటర్ కిషోర్ అన్నారు. మంగళవారం కుప్పం బాదూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాల్య వివాహాలు, మహిళల్లో రక్తహీనతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. గ్రామాల్లో బాలికల తల్లిదండ్రులు బాల్యవివాహాలను చేయడానికి సిద్ధపడితే సంబంధిత అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తల దృష్టికి తీసుకురావాలన్నారు. మహిలల్లో రక్తహీనత నిర్మూలనకు ఆకుకూరలు, కాయగూరలు, గ్రుడ్లు సమృద్ధిగా తినాలని అన్నారు. బాలికలు వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధవహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దామోదరం, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రేవతి, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

నగరి, నవంబరు 22 ప్రభాతవార్త : మండలంలోని గుడి కండ్రిగ వద్ద జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో శివశంకర్ రెడ్డి (36), వెంకట్రామిరెడ్డి (40) అనే ఇద్దరికి తీవ్ర గాయలయ్యాయి. ఎస్ఐ శివశంకర్ తెలిపిన మేరకు నాసిక్ నుంచి చెన్నైకు ఆయిల్ ట్యాంక్‌లు తీసుకెళుతున్న ఈచర్ వాహనం చెన్నై నుంచి కడపకు సరుకులు తీసుకెళుతున్న ఈచర్ వాహనం మంగళవారం ఉదయం గుడి కండ్రిగ వద్ద ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. ప్రమాదంలో కడపకు వెళుతున్న ఈచర్ వాహనంలోని శివశంకర్‌రెడ్డి, వెంకట్రామిరెడ్డిలకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం వీరిని స్థానిక ఏరియా ఆస్పత్రికి తరలించారు. ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ప్రమాదానికి గురైన వాహనాలను రోడ్డుపై నుంచి పక్కకు నెట్టి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గెస్ట్ లెక్చరర్స్‌కు దరఖాస్తు చేసుకోండి : ప్రిన్సిపాల్

వెదురుకుప్పం, నవంబర్ 22 ప్రభాతవార్త : అతిథి అధ్యాపకులుగా పనిచేయడంకు ఆశక్తి అర్హతకల్గిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని వైయెస్సార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అన్నపూర్ణ శారద సోమవారం తెలిపారు. కళాశాలలో బోటనీ, జువాలజీ, మ్యాథమెటిక్స్, కంప్యూటర్ సైన్స్, ఎకనామిక్స్, ఫిజిక్స్ సబ్జెక్టులను బోధించడంకు అధ్యాపకులు అసరమని ఆశక్తి మరియు విద్యార్హత కల్గిన వారు నవంబర్ 26 లోపు దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. ఇతర వివరాలకు 6302500965 నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

ఆడబిడ్డల చున్నీలు తీయించడం సిగ్గు చేటు!

శ్రీకాళహస్తి, నవంబర్ 22 ప్రభాతవార్త : ఆడబిడ్డల చున్నీలు తీయించడం సిగ్గుచేటు జగన్‌రెడ్డి అంటూ తిరుపతి తెలుగుదేశం పార్లమెంటు మహిళా అధ్యక్షురాలు చక్రాల ఉష ఓప్రకటన విడుదల చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రెండు రోజుల క్రితం నరసాపురంలో సాక్షాత్తు ముఖ్యమంత్రి పాల్గొన్న సభలో దేశంలో ఎక్కడా జరగనటువంటి అవమానం మహిళలకు జరిగిందన్నారు. నమ్మి ఓట్లు వేసిన జనాలంటే సిఎం సభకు ఎక్కడ జరిగితే అక్కడ బారికేడ్లు, మూడు రంగుల పరదాలు, పాఠశాలలకు, కళాశాలలకు సెలవులు, పోలీసుల పహరాతో సభలు చేసే సిఎంఇప్పుడు ఆడవారి చున్నీలమీద కూడా నిబంధన పెట్టడం సిగ్గుచేటని రాబోవుకాలంలో ఇంకా ఎలాంటి దుశ్చర్యలు చేస్తారో అని ప్రజలు విస్తుబోతున్నారు.

సైన్సు ప్రదర్శనలతో మేధాశక్తిని పెంచుకోవచ్చు : ఎంఈవో

శ్రీకాళహస్తి, నవంబర్ 22 ప్రభాతవార్త : సైన్సు ప్రదర్శనలతో విద్యార్థులతో మేధాశక్తిని పెంచుకోవ్చని విద్యాశాఖాధికారిణి ఆర్.భువనేశ్వరి తెలిపారు. మంగళవారం పురపాలక సంఘ పరిధిలోని తెలుగు గంగ కాలనీలో ఉన్న సరస్వతీబాయి పురపాలక ఉన్నత పాఠశాలలో పాఠశాల స్థాయి సైన్సు ప్రదర్శన నిర్వహిం చారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈవో భువనేశ్వరి విచ్చేసి ప్రారంభించారు. ఈసందర్భ ంగా ఆమె మాట్లాడుతూ సైన్సు ప్రదర్శనలు విద్యార్థుల్లో మేధాశక్తిని పెంచుతుందని భావితరాలకు ఉపయోగపడే సైన్సు ప్రదర్శనలు తయారు చేసే విధానాన్ని సైన్సు ఉపాధ్యాయులు నేర్పించాలన్నారు.అనంతరం విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు డి.బృందాదేవి,, ఉపాధ్యాయులు ఆర్.గోపాల్‌యాదవ్, సి.పుష్పలత, ఎ.మంజుభార్గవి, కె.సరస్వతీ, సి.నాగరత్నమ్మ, ఆర్.భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఫలాలను క్షేత్ర స్థాయిలో అందించాలి:ఎంపిపి

నగరి, నవంబరు 22 ప్రభాతవార్త : ప్రభుత్వ ఫలాలు క్షేత్ర స్థాయిలో అందాలని ఎంపిపి భార్గవి అన్నారు. మంగళవారం వెలుగు కార్యాలయంలో ఆమె అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. స్థానిక మత్స్యకారులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను అమలు చేయడంలో సమస్యలు న్నాయని వాటిని మత్స్యశాఖ అధికారులు పరిష్కరించాలని సర్పంచ్‌లు కోరగా ఆ శాఖ ఎఫ్‌డిఒ రామ్‌మోహన్ మాట్లాడుతూ మత్స్యకారులు పెన్షన్ పొందేందుకు ఫిషరీస్ కోపరేటివ్ సొసైటీ సభ్యులై వుండాలన్నారు. ఎంపిహెచ్ఇఒ రవీంద్ర మాట్లాడుతూ ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని వివరించారు. సిడిపిఒ కృష్ణవేణి మాట్లాడుతూ ఈ నెల ఒకటో తేదీ నుంచి 30 వరకూ గ్రోత్ మానిటరింగ్ డ్రైవ్ (పెరుగుదల పర్యవేక్షణ) నిర్వహిస్తున్నట్టు తెలిపారు. మంత్రి రోజా సహకారంలో మండలంలో పలు ప్రభుత్వ పథకాలను నిరాటంకంగా అమలు చేస్తున్నామన్నారు. సర్పంచ్, ఎంపిటిసిలు ఈ ఫలాలను క్షేత్ర స్థాయిలో ప్రజలకు అందేలా బాధ్యత తీసుకోవాలని కోరారు. సమావేశంలో వైస్ ఎంపిపిలు కన్నియప్ప, వెంకటలక్ష్మి, పిఎసిఎస్ ఛైర్మన్ తిరుమలరెడ్డి, వివిధ శాఖల అధికారులు, పంచాయతీ, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

భక్తులకు అన్నదానం

పుత్తూరురూరల్, నవంబరు 22 ప్రభాతవార్త: పుత్తూరు పట్టణం కార్వేటినగరం రోడ్డులో వెలసిన గ్రామదేవత శ్రీ ఆరేటమ్మ ఆలయంలో మంగళవారం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఉదయం ఆలయంలోని మూల ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక అభిషేకాలు చేశారు. అనంతరం అమ్మవారిని ప్రత్యేక పుష్పాలతో అలంకరించి పూజలు చేశారు. మధ్యాహ్నం ఆలయ ఆవరణలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఉభయ దాతగా డి.సుబ్రహ్మణ్యం, డి.మంజుల కుమారుడు సుమంత్ కుమార్తె సుప్రియ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మనోహర్‌రెడ్డి, పాలకమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సదాశివ గిరిజన కాలనీలో పారిశుధ్య పనులు

పుత్తూరురూరల్, నవంబరు 22 ప్రభాతవార్త: పుత్తూరు మండలం రామకృష్ణాపురం పంచాయతీలోని సదాశివ గిరిజన కాలనీలో మంగళవారం సర్పంచ్ విరిత, వైస్ సర్పంచ్ పద్మావతి ఆధ్వర్యంలో పారిశుధ్య పనులు చేపట్టారు. గ్రామంలోని మురుగునీటి కాలువల్లోచెత్తను తొలగించారు. అలాగే వీధులను శుభ్రం చేయిం చడంతో పాటు దోమల నివారణకు మందును పిచికారి చేయించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు దేవేంద్రరెడ్డి, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

శివయ్యను దర్శించుకున్న ఎంపి గురుమూర్తి

సత్వరం బకాయిల చెల్లింపుకు చర్యలు

- కలెక్టరేట్ ఎదుట యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఉద్యోగ, ఉపాధ్యాయులు ధర్నా

చిత్తూరు, నవంబర్ 22 ప్రభాతవార్త: ఉద్యోగ, ఉపాధ్యాయులకు ప్రభుత్వం బకాయి పడ్డ పిఎఫ్, ఎపిజిఎల్ఐ రుణాలు, ఫైనల్ పేమెంట్‌కు సంబంధించిన మొత్తాలను సత్వరం చెల్లించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం కలెక్టరేట్ ఎదుట యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఉద్యోగ, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి రాష్ట్ర యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ గత ఎనిమిది నెలలుగా ఉద్యోగ, ఉపాధ్యాయులు దాచుకొన్న పిఎఫ్, ఎపిజిఎల్ఐలకు సంబంధిచిన రుణాలు, ఫైనల్ పేమెంట్లు, డిఎ బకాయిలు ప్రభుత్వం ఇప్పటి వరకు చెల్లించలేదని ఆరోపించారు. దీనిపై ప్రభుత్వంతో పలుమార్లు చర్చలు నిర్వహించినప్పటికీ ఫలితం లేకపోవడంతో ఉద్యోగ, ఉపాధ్యాయులు ధర్నాకు దిగాల్సి వచ్చిందన్నారు. అలాగే రాష్ట్రంలో జనవరి నుండి పిఆర్‌సిని అమలు చేసినా ఇప్పటి వరకు దానికి సంబంధించిన బకాయిలు చెల్లించలేదని ఆరోపించారు. రాష్ట్ర యుటిఎఫ్ కార్యదర్శి ఎస్ఎస్ నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వం అసెంబ్లీ సాక్షిగా ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన అన్ని బకాయిలను ఒక నెల రోజులతోపు చెల్లిస్తామని గత ఏప్రిల్‌లో చెప్పడం జరిగిందని అయితే ఇప్పటి వరకు ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన బకాయిల్లో ప్రభుత్వం ఒక్కపైసా చెల్లించలేదని ధ్వజమెత్తారు. రాష్ట్ర యుటిఎఫ్ కార్యదర్శి రఘుపతిరెడ్డి మాట్లాడుతూ సిపిఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానంను అమలు చేయాలని డిమాండ్ చేశారు. మధ్యమార్గంగా జిపిఎస్‌ను తీసుకురావడం తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు పేర్కొన్నారు. సిపిఎస్ రద్దు కోసం ఇప్పటికే పలు పోరాటాలు చేశామని ఇకపై పోరాటాలు సాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన బకాయి మొత్తాలను సత్వరం చెల్లించకుంటే విజయవాడలో ఈ నెల 30వ తేదీ పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఒక్క చిత్తూరు జిల్లాలోనే పిఎఫ్ రూ.48.02 కోట్లు, ఎపిజిఎల్ఐ రూ.26.78 కోట్లు, డిఎ, ఇఎల్ రూ.44.78 కోట్లు, హాఫ్‌పే లీవ్ రూ.13.25 కోట్లు చెల్లించాల్సి వుందన్నారు. ధర్నా అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి రాజశేఖర్‌ను కలిసి యుటిఎఫ్ సంఘ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా యుటిఎఫ్ నాయకులు జివి రమణ, ముత్యాలురెడ్డి, సుధాకర్‌రెడ్డి, సోమశేఖర్‌నాయుడు, రెహనాబేగం, సూర్యప్రకాష్, పిఆర్ మునిరత్నం, ప్రసన్నకుమార్, రెడ్డప్పనాయుడు, ఎస్‌పి భాషా, దక్షిణామూర్తి, జగన్మోహన్‌రెడ్డి, సి.ప్రకాష్, సురేష్, సరిత, ఎ.కృష్ణమూర్తి, రుపా, మణిగండన్, విజయకుమార్, ఎన్‌వి రమణ, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

నిబంధనల ప్రకారమే టెండర్ల రూపకల్పన

-ఏపిఎస్‌పిడిసిఎల్ సిఎండి కె.సంతోషరావు

తిరుపతి ప్రెస్‌క్లబ్,నవంబర్ 22 ప్రభాతవార్త:స్మార్ట్ మీటర్ల టెండర్ల ప్రకియలో స్పెక్ట్రమ్ ఆఫ్ బిల్డర్స్‌ను మాత్రమే ఆహ్వానిస్తున్నారని పేర్కొనడం వాస్తవం కాదని,కేంద్ర ఇంధన శాఖ నియమ నిబంధనల మేరకే స్మార్ట్ మీటర్ల టెండర్ల రూపకల్పన చేయడం జరిగిందని ఏపిఎస్‌పిడిసిఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోషరావు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.ఓ ప్రధాన తెలుగు దినపత్రికలో మంగళవారం 'అస్మదీయులకేనా మీటర్లు?' అనే శీర్షికతో ప్రచురితమైన కథనంపై ఆయన స్పందించారు. డిస్కంలలో గృహ,వాణిజ్య, పరిశ్రమలు, ప్రభుత్వ తదితర విద్యుత్ సర్వీసులకు స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేసేందుకు వీలుగా కేంద్ర ప్రభుత్వ ఇంధన శాఖ నిర్దేశించిన నిబంధనల మేరకే స్మార్ట్ మీటర్ల టెండర్ల ప్రకియను రూపొందించినట్లు తెలిపారు.దేశవ్యాప్తంగా విద్యుత్ సంస్థలు ఇవే నిబంధనలను అవలంభించడం జరుగుతోందన్నారు. కేంద్ర ఇంధన శాఖ రూపొందించిన నిబంధనల ప్రకారం ఈ టెండర్లలో పాల్గొనదలచిన సంస్థలు కేంద్ర ఇంధన శాఖ ఆమోదం పొంది ఉండాలన్నారు. ఈ ఆమోద ప్రకియకు సంబంధించిన వివరాలను కూడా ఇఆర్‌సి వెబ్‌సైట్‌లో పొందుపరచడం జరిగిందని,ఈ నమోదు ప్రక్రియకు ఇంకా అవకాశం ఉందని తెలియచేశారు.జాతీయ స్థాయిలో ఆమోదం పొందిన 29 సంస్థల వివరాలు వెబ్ సైట్‌లో అందుబాటులో ఉన్నాయని,ఏ ఒక్కరి కోసమో ఈ నిబంధనలను రూపొందించలేదని ఆయన వివరించారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల మేరకు టెండర్ల ప్రకియలో భాగంగా సంబంధిత డాక్యుమెంట్లను న్యాయ సమీక్షకు సమర్పించామన్నారు.కేంద్ర ఇంధన శాఖ అన్ని సాంకేతిక,ఆర్థిక కారకాలను దృష్టిలో ఉంచుకుని టెండర్ల ప్రక్రియను రూపొందించడం జరిగిందన్నారు. కేంద్ర సంస్థ అయిన సెంట్రల్ పవర్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (సిపిఆర్ఐ)లో మీటర్ల సాంకేతికత,సాఫ్ట్‌వేర్,డేటా కమ్యూనికేషన్ తదితర అంశాలపై పరీక్షలను నిర్వహించడం గత ఆరె నెలలుగా జరుగుతున్నది. వీటిలో అర్హత సాధించిన 29 సంస్థలను టెండర్లలో పాల్గొనేందుకు అనుమతిస్తూ ధృవీకరణ పత్రాన్ని జారీ చేయడం జరిగిందన్నారు. ఈ మీటర్ల డేటాలో సమాచారం చోరీ అయ్యే అవకాశం లేకుండా పరీక్షల నిబంధనలను రూపొందించడం జరిగిందని సిఎండి సంతోషరావు స్పష్టం చేశారు.

హమ్మయ్యా.. క్షేమంగా ఇరకందీవికి చేరుకున్న జాలర్లు

ఇరకం కుప్పం వాసులతో మత్స్యశాఖ సిబ్బంది చర్చలు

తడ, నవంబర్ 22 ప్రభాతవార్త : తడ మండలం ఇరకం దీవికి చెందిన గ్రామ పెద్దలతో మత్స్యశాఖ సిబ్బంది మంగళవారం చర్చలు జరిపారు. సోమవారం జరిగిన ప్యాసింజర్ బోటు సంఘటన తర్వాత అధికారులు ఈ దీవిపై దృష్టి మరల్చారు. పులికాట్ సరస్సులో దారి తప్పిన బోటు కారణంగా ప్రయాణికులు ఇబ్బందులకు గురికావడం, మంగళవారం తుపాను వాతావరణం మరింత ఎక్కువగా కనిపించడంతో ఉదయం భీములవారిపాలెం పడవల రేవుకు మత్స్యశాఖ సిబ్బంది చేరుకున్నారు. అయితే ముందురోజు జరిగిన సంఘటనలతో ఇరకం కుప్పం పెద్దలు కూడా సమావేశమై అటు సున్నాంబుగోళం, ఇటు ఆరంబాకం పాఠశాలలకు పిల్లలు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. కేవలం వివిధ పనుల మీద గట్టుకు చేరేందుకు ఇరకం కుప్పం వాసులు ప్యాసింజర్ బోటు ద్వారా భీములవారిపాలెం వచ్చారు. అక్కడే ఉన్న సాగరమిత్ర సిబ్బంది వారితో మాట్లాడుతూ ప్యాసింజర్ బోటును కూడా నడపవద్దని ఉన్నతాధికారులు తమకు కొన్ని జాగ్రత్తలు చెప్పి ఉన్నారని పేర్కొన్నారు. అయితే నిత్యం తాము వివిధ పనులపై బయటి ప్రాంతాలకు రాకుంటే కడుపు నిండదని గ్రామస్తులు తెలిపి, ఈ సమస్యను రెవెన్యూ అధికారులతో మాట్లాడతామని జవాబిచ్చారు. సాగరమిత్ర సిబ్బంది నాసర్, సురేష్, బలరామ్‌లు ఇరకం గ్రామస్తులతో మాట్లాడారు. అక్కడ ఎంపీటీసీ మణి, గుణ, జయపాల్ తదితరులు తమ సమస్యల మీద అధికారులకు మరోసారి వివరించారు. పులికాట్ సరస్సు సముద్రంలాగా నీటి నిండి అలలు, ఈదురుగాలులు ఉన్నప్పటికీ ఇరకం గ్రామస్తులు తడకు రావడంతో వారిని మధ్యాహ్నం క్షేమంగా అధికారులకు వెనక్కి పంపించారు. రెవిన్యూ, మత్స్యశాఖ అధికారులు జోక్యం చేసుకుని వీరినందరినీ ఒక పడవలో ఎక్కించగా, ఓ పరిశ్రమలో పనిచేసే మహిళా కార్మికులకు మరో పడవలో వెనక్కి పంపించారు. అనంతరం ఇరకంలో వారు క్షేమంగా చేరినట్లు మండల కేంద్రానికి ఫోటోలతో సహా సమాచారం అందడంతో ఊపిరి పీల్చుకున్నారు. సాగరమిత్ర కారకర్తలు నాచర్, సురేష్, బలరామ్‌లతో పాటు ఇరకం విఆర్ఓ రమాదేవి, వెటర్నరీ అసిస్టెంట్ కిరణ్‌కుమార్ తదితరులు అధికారులతో బృందంలో వున్నారు.

రీ సర్వే కార్యక్రమం విజయవంతం చేయాలి : జాయింట్ కలెక్టర్

వెదురుకుప్పం, నవంబర్ 22 ప్రభాతవార్త : ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని రీ సర్వే పనులను చేపట్టిందని రెవెన్యూ ఉద్యోగులు క్షేత్రస్థాయిలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా సజావు గా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మండలంలో పర్యటించి, తహాశీల్దార్ కార్యాలయంలో విఆర్‌వోలతో రీ సర్వే పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రోన్ సర్వే పూర్తి అయిన గ్రామాలల్లో ప్రభుత్వ భూములు, గ్రామాల కొలతలు క్షేత్రస్థాయిలో పరిశీలించి సరిచూసుకోవల్సిన బాధ్యత విఆర్‌వోల పై ఉందన్నారు. జిల్లాలో భారీ ఎత్తున రీ సర్వే కార్యక్రమం చేపట్టబడుతుందని, అందులో భాగంగా వెదురుకుప్పం మండలంలో మొత్తం 32 గ్రామాలకు గాను 12 గ్రామాల్లో డ్రోన్ ఫ్లై పూర్తి కావడం జరిగిందని చెప్పారు. త్వరలోనే ఓఆర్ఐ షీట్లు రానున్నాయని ఈలోగా క్షేత్రస్థాయిలో ప్రభుత్వ భూములు,గ్రామకంటాలను కొలవడం పూర్తి చేయాలని ఓఆర్ఐలు వచ్చిన తరువాత 100 రోజులలో మిగతా ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. మ్యుటేషన్ దరఖాస్తులు సకాలంలో పరిష్కరించాలని ప్రధానంగా రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. రీ సర్వే కార్యక్రమం 100 సంవత్సరాల తరువాత నిర్వహించడబడుతుందని, ఈ కార్యక్రమంను ఒక ఛాలెంజ్‌గా తీసుకుని ఎటువంటి తప్పులకు అవకాశం లేకుండా చూడాలన్నారు. తహాశీల్దార్ పుల్లా ండ్డి, డిప్యూటీ తహాశీల్దార్ కోమల, విఆర్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

మళ్ళీ అదే నాసిరకం పనులు

- పాలసముద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాల నాడు-నేడు పనులపై ఆరోపణల వెల్లువ

పాలసముద్రం, నవంబర్ 22 ప్రభాతవార్త: పాలసముద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రభుత్వం నాడు-నేడు పనుల కింద మంజూరు చేసిన నిధులతో నాసిరకం పనులు చేపట్టారని ఆరోపణలు వెల్లువెత్తడంతో తాత్కాలికంగా నిలుపుదల చేసిన కాంట్రాక్టర్లు ఈ వ్యవహారం సర్దుమణగడంతో మళ్ళీ నాసిరకం పనులు చేపట్టడానికి సిద్ధమయ్యారు. పాలసముద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు నాడు-నేడు కింద ప్రభుత్వం 72 లక్షల రూపాయలను మంజూరు చేసింది. ఈ పనులను తల్లిదండ్రుల కమిటీ సభ్యులు కాకుండా కళాశాల ప్రిన్సిపల్, డిఇలు కుమ్మక్కై నాసిరకం పనులు చేపట్టి నిధులు కాజేయాలని నిర్ణయించి పనులు చేపట్టారు. ఈ విషయంను 'ప్రభాతవార్త' వెలుగులోకి తీసుకురావడంతో మండల అధికార యంత్రాంగం మొత్తం వెళ్ళి పనులను పరిశీలించి నాసిరకం పనులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం నాసిరకంగా చేపట్టిన ప్రహరిగోడ బేస్‌మెంట్‌ను పూర్తి స్థాయిలో తొలగించి మళ్ళీ కొత్తగా బేస్‌మెంట్ నుండి నాణ్యతగా చేపట్టాలని అధికారులు ఆదేశించారు. ఈ మేరకు సరే అని చెప్పిన కళాశాల యాజమాన్యం కొన్ని రోజుల పాటు స్తబ్దుగా వుండి ప్రస్తుతం మళ్ళీ అదే పనులు కొనసాగిస్తుండటంతో ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ వ్యవహారంపై జాతీయ మానవ హక్కుల సంఘం ఎపి ఉపాధ్యక్షుడు మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ కళాశాలలో జరుగుతున్న నాసిరకం పనులను జిల్లా అధికారులు తనిఖీ చేసి పనులు నాణ్యతగా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం నిర్మిస్తున్న ప్రహరిగోడ మరీ నాసిరకంగా వుండటంతో విద్యార్థులు ప్రమాదానికి గురయ్యే అవకాశం వుందని దీనిపై జిల్లా అధికారులు స్పందించాలని ఆయన కోరారు.

పద్మావతి అమ్మవారికి 'పద్మశాలీయుల' పుట్టింటి సారె..

తిరుచానూరు,నవంబర్ 22 ప్రభాతవార్త: పద్మశాలీయుల ఆడపడుచు తిరుచానూరులో వెలసిన శ్రీ పద్మావతి అమ్మవారనే విషయం జగమెరిగిన సత్యం. ప్రతి ఏడాది జరిగే అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల సందర్భంగా పుట్టింటి నుండి సారెను సమర్పించడం అనాదిగా వస్తోంది.ఇందులో భాగంగా మంగళవారం పాడిపేటకు చెందిన పద్మశాలీయులు తమ కుటుంబాలతో కలిసి పాడిపేట గ్రామంలోని పద్మశాలీయుల కుల దైవమైన శ్రీ భద్ర లక్ష్మీ సమేత భావనారాయణ స్వామి వారి ఆలయం నందు పుట్టింటి చీర సారెకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయం నుండి సారెతో శోభాయాత్రను గ్రామ పుర వీధుల్లో నిర్వహించి,అనంతరంతిరుచానూరులోని పద్మసరోవరం వద్ద నున్న పసుపు మండపం చేరుకున్నారు. తరువాత ఆలయ మర్యాదలతో పద్మావతి అమ్మవారికి లాంచనంగా సారెను సమర్పించారు.ఈ కార్యక్రమంలో పాడిపేటకు చెందిన వారితో పాటు దేశ,విదేశాల నుండి వచ్చిన పద్మశాలీయులు కుటుంబాలతో కలిసి పాల్గొన్నారు.

పిఇఎస్ ఆస్పత్రిలో అరుదైన బ్రెయిన్ ట్యూమర్ శస్త్ర చికిత్స

కుప్పం, నవంబర్ 22 ప్రభాతవార్త : పిఇఎస్ వైద్య కళాశాల ఆస్పత్రిలో అత్యంత అరుదైన బ్రెయిన్ ట్యూమర్ శస్త్ర చికిత్సను సీనియర్ న్యూరో సర్జన్ డా॥ మయూర్ వి.కాకు అధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు. బెంగళూరుకు చెందిన 72 ఏళ్ల మహిళ ఐదు నెలలుగా నడవడం కోల్పోయి ఎడమపాదం బలహీనంగా మారింది.ఆమె కుప్పం పిఇఎస్ ఆస్పత్రికి కాగా ఎంఆర్ఐ స్కాన్ చేయగా కణతిని గుర్తించినట్లు తెలిపారు. ఈ కణతి ముఖ్యమైన రక్తనాళాల్లో చుట్టబడి ఉండడంతో రక్తనాళాలు దెబ్బతిని రోగి కోమా లేదా మృతి చెందే అవకాశం ఉంటుందన్నారు. ఈనేపథ్యంలో పిఇఎస్‌లోని ఆధునాతన వైద్య పరికరం కుసా సాయంతో పూర్తిగా ట్యూమర్‌ను తొలగించినట్లు తెలిపారు. దీంతో మహిళ కోలుకుని నాలుగోరోజు నుంచి నడవడం మొదలు పెట్టిందన్నారు. అతి తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందిస్తున్న పిఇఎస్ విద్యా సంస్థల ఛైర్మన్ డా॥ ఎంఆర్ దొరస్వామి, ఎండి డా॥ సురేష్, ఎఎండి డా॥ రూపసురేష్, న్యూరో సర్జన్ డా॥ మయూర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

సిఎం వైఎస్ జగన్‌తోనే రాష్ట్ర అభివృద్ధి : ఎమ్మెల్యే

గుడిపాల, నవంబర్ 22 ప్రభాతవార్త: సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పేర్కొన్నారు. మండల పరిధిలోని నారగల్లు పంచాయతీ పరిధిలో మంగళవారం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ప్రతి ఇంటికి వెళ్ళి ప్రభుత్వం అందిస్తున్న పథకాలు లబ్దిదారులు చేరుతున్నాయా! లేదా! అనే విషయాలను అడిగి తెలుసుకొన్నారు. అలాగే ప్రభుత్వం అర్హులైన వారికి అందిస్తున్న సంక్షేమ పథకాలను ఆయన వివరించారు. ఈ సందర్భంగా గ్రామంలో డ్రైనేజీ, వీధి దీపాల సమస్య వుందని ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వాటిని పరిశీలించి సత్వరం చేపట్టాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ప్రసాద్‌రెడ్డి, జడ్పీ వైస్ ఛైర్మన్ రమ్య, ఎంపిడిఓ ఉపేంద్ర, తహసిల్దారు బాబు రాజేంద్రప్రసాద్, సింగిల్‌విండో అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, మండల వైకాపా కన్వీనర్ జనార్ధన్, నాయకులు మోహన్‌బాబు, జనప్రియ, రాజనీకాంత్, కారుమేఘం, సిరంబరసన్, అధికారులు, వైకాపా కార్యకర్తలు పాల్గొన్నారు.

బాధ్యతగా సస్టైనబుల్ డెవలప్‌మెంట్ సర్వే

- డిఆర్ఓ రాజశేఖర్, జడ్పీ సిఇఓ ప్రభాకర్‌రెడ్డిలు

చిత్తూరు, నవంబర్ 22 ప్రభాతవార్త: రాష్ట్రంలో సస్టైనబుల్ డెవలప్‌మెంట్ కోసం నిర్వహిస్తున్న సర్వేకు ప్రజలు పూర్తి సహ కారం అందించి సర్వే సక్రమంగా, బాధ్యతగా జరిగేలా చూడాలని జిల్లా రెవెన్యూ అధికారి రాజశేఖర్, జడ్పీ సిఇఓ ప్రభాకర్‌రెడ్డిలు కోరారు. సస్టైనబుల్ డెలవప్‌మెంట్ సర్వే జరుగుతున్న యాదమరి మండలం కోణాపల్లి గ్రామ సచివాలయం, చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గాయత్రి నగర్ వార్డు సచివా లయం పరిధిలో డిఆర్ఓ రాజశేఖర్, జడ్పీ సిఇఓ ప్రభాకర్‌రెడ్డిలు తనిఖీ చేశారు.వారు మాట్లాడుతూ ప్రధాన మంత్రి మాతృత్వ వందన యోజన, అనిమియా, 15-49 వయస్సు వున్న గర్భిణీ మహిళలు, ఆసుపత్రుల్లో ప్రసవం పొందిన మహిళలు, ఇమ్యునైజేషన్, టిబి వ్యాధులపై జరుగుతున్న ఈ సర్వే ప్రకారం వ్యాధి లక్షణాలు వున్న వారికి గుర్తించి వారి వివరాలను సేకరించి పక్కాగా పంపితే వారికి సరైన మందులు అందజేసే అవకాశం వుంటుందన్నారు. ఈ సర్వేలో ఎలాంటి నిర్లక్ష్యం వుండరాదని వారు స్పష్టం చేశారు. అలాగే సర్వే వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అధికారులను వారు ఆదేశించారు.

చంద్రగిరి "జాతర" వేడుకలకు సన్నద్ధం

ఎల్లమ్మ ఆలయ మాజీ చైర్మన్, పినపెద్ద పాకాల సతీష్‌కుమార్ రెడ్డి

చంద్రగిరి, నవంబర్ 15 ప్రభాతవార్త: చంద్రగిరి జాతర వేడుకలకు సర్వం సన్నద్ధం చేస్తున్నట్లు శ్రీ మూలస్థాన ఎల్లమ్మ ఆలయ మాజీ చైర్మన్, జాతర వేడుకల కార్యనిర్వాహక పినపెద్ద పాకాల సతీష్‌కుమార్‌రెడ్డి తెలిపారు. గ్రామదేవతకు చెల్లెళ్ళు అయిన నాలుగు గంగమ్మల పూజాధి కార్యక్రమాలు సంప్రదాయపద్ధతిలో అంబళ్ళు సమర్పించారు. ఈసందర్భంగా ఎంఎల్ఏ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సహాయ సహకారాలతో పినపెద్దలు విరూపాక్షి శంకర్ రెడ్డి, మొక్కల రాజారెడ్డి, నామాల శ్రీనివాసులు పర్యవేక్షణలో గ్రామ పెద్దలతో కలసి మేళతాళాలు, పంబలు, దప్పు వాయిధ్యాలతో అమ్మవారి త్రిశూలంను ఊరేగింపుగా మిట్టగంగమ్మ వారి ఆలయానికి తీసుకువచ్చి త్రిశూలానికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సూరి స్వామి, పార్లపల్లి చంద్రశేఖర్ రెడ్డి, పాకాల చేతన్‌కుమార్ రెడ్డి, తనూజ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ రత్న అవార్డు అందుకున్న జయలక్ష్మి

పలమనేరు,నవంబర్ 22,ప్రభాతవార్త: పలమనేరులో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయురాలుగా పని చేస్తున్న జయలక్ష్మీ ఉపాధ్యాయ రత్న అవార్డు అందుకున్నారు.ఈ నెల 20న తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ చెందిన ఆల్ ది బెస్ట్ అకాడమీ ఆధ్వర్యంలో సుందరయ్య కళానిలయంలో జరిగిన రాష్ట్రస్థాయి విశిష్ట ప్రతిభా పురస్కార ప్రధానోత్సవంలో పలమనేరు మండలం సాకేపూరు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయరాలుగా పని చేస్తున్న జయలక్ష్మికు తెలంగాణ స్టూట్ హ్యూమన్ రైట్స్ కమీషన్ చైర్మన్ జస్టిస్ డా.చంద్రయ్య,తెలంగాణ హైకోర్టు జడ్జి ఎస్.నంద చేతుల మీదుగా అవార్డును ప్రధానం చేశారు.

ఉష్ణ కవచంలో ఉపగ్రహాలు



శ్రీహరికోట/తడ,నవంబర్ 22 ప్రభాతవార్త: శ్రీహరికోట నుండి ఈనెల 26వ తేదీన ప్రయోగించనున్న పిఎస్ఎల్‌వి సి5 రాకెట్‌లో 9 ఉపగ్రహాలను అనుసంధానం చేశారు. హీట్ షీల్డ్ అనబడే ఉష్ణ కవచంలో మన దేశీయ ఉపగ్రహం ఈఓఎస్06తో పాటు మిగిలిన ఉపగ్రహాలను కూడా శాస్త్రవేత్తలు భద్రంగా అమర్చారు. ఈ ఉష్ణ కవచం నాలుగు దశల కాకుట్ శీర్ష భాగంలో వుంటుంది. ఇదిలా వుండగా రాకెట్ ప్రయోగానికి సంబంధించి బుధవారం గ్రౌండ్ రహార్సల్స్ నిర్వహించచునన్నారు. ఆ తర్వాత తుది ఏర్పాటు పూర్తి చేసి శనివారం పగటి పూట 11.56 గంటలకు అంతరిక్షంలోకి ప్రయోగిస్తారు.

అమరరాజా బంగారు పతకాల పంట

అంతర్జాతీయ స్థాయిలో 8 వార్డులు కైవసం

రేణిగుంట, నవంబరు 22 ప్రభాతవార్త: ఇండోనేషియాలోని జకార్తాలో గత వారం 15వ తేదీ నుంచి 18 నవంబరు వరకు జరిగిన 47వ అంతర్జాతీయ స్థాయి క్వాలిటీ కంట్రోల్ సర్కిల్ పోటీల్లో అమరరాజా సంస్థకు 8 అత్యున్నత పురస్కారాలు(బంగారు పతకాలు) కైవసం చేస్తుందని యాజమాన్యం మంగళవారం తెలిపింది. లెడ్ యాసిడ్ బ్యాటరీ తయారీ, పవర్ కన్వర్షన్ ఉత్పత్తులు, ఇంజనీరింగ్, ప్లాస్టిక్స్, ఎలక్ట్రానిక్స్, ఇన్ఫ్రాస్ట్రక్చర్, ఇండస్ట్రీయల్ సర్వీసెస్, ఆహార ఉత్పత్తులు లాంటి వివిధ రంగాల్లో వ్యాపారాలను ఇండియన్ బహుళ జాతి సంస్థ అయినా అమరరాజా నుంచి 8 టీమ్‌లు పోటీల్లో పాల్గొన్నాయి. ప్రపంచ వ్యాప్తంగా 14 దేశాల నుంచి 800 బృందాలకు చెందిన 5 వేల మందితో పోటీ పడి ప్రతి విభాగంలోను అమరరాజా బృందం గోల్డ్ అవార్డు గెలుచుకుంది. ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ హర్షవర్ధన్ గౌరినేని మాట్లాడుతూ మహోన్నత విజయాలనేవి ఎప్పుడూ కూడా ఉమ్మడి లక్ష్యంగా దిశగా ఒకే తరహా ఆలోచనతో ముందుకు వచ్చి కలసికట్టుగా పని చేసినప్పుడే వస్తాయన్నారు. తమ టీమ్‌లు అసాధారణ విజయాలతో నిరూపించాయన్నారు. అంతర్జాతీయ స్థాయిలో అమరరాజా టీమ్‌లు ఎందులో తగ్గవని ధీమా వ్యక్తం చేశారు. ఉద్యోగుల సమిష్టి కృషి గొప్ప ఫలితాలను సాధించడానికి, మహోన్నత శిఖరాలను అధిరోహించడానికి సహాయ పడ్డాయన్నారు. క్వాలిటీ సర్కిల్‌లోని ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేశారు. చీఫ్ ఆపరేషన్స్ ఆఫీసర్ నరసింహులునాయుడు, ఆయనతో పాటు మాట్లాడిన వారిలో ఉన్నారు.

తిరుపతిరూరల్ తహశీల్దార్ కార్యాలయంలో 'భూ రికార్డులు తారుమారు'?

-40 సంవత్సరాలు అనుభవంలో ఉన్న భూమి రాత్రికి రాత్రే మార్పు ! బాధితులు వెంకటరమణారెడ్డి

తిరుపతిరూరల్, నవంబర్22 ప్రభాతవార్త: తిరుపతిరూరల్ తహశీల్దార్ కార్యాలయంలో భూ రికార్డులు తారుమారు చేసి, 40 సంవత్సరాలుగా అనుభవంలో ఉన్న భూమిని రాత్రికి రాత్రే ఇతరులపై మార్పు చేసారని బాధితులు వెంకటమునిరెడ్డి, వెంకట రమణాలరెడ్డిలు ఆరోపించారు. తిరుపతి రూరల్ దామి నేడు గ్రామ లెక్కదాఖల సర్వేనెంబర్ 92-2లో 1.66 ఎకరాల భూమి కలదు. ఈ భూమిని రాత్రికి రాత్రే బత్తల గిరిబాబు, బి. వెంకట స్వామి నాయుడు పేర్లపై అన్‌లైన్ చేసారని వెంటకరమణారెడ్డి ఆవేదన వ్యక్తం చేసారు. గత 40 సంవత్సరాలుగా తమ ఆధీనంలో ఉన్న భూమికి నకిలీ డాక్యు మెంట్లతో ఎలా ఇతరులపై అన్‌లైన్ చేసారో ప్రశ్నించడానికి మంగళవారం తహశీల్దార్ కార్యాలయానికి వచ్చిని బాధితులకు చుక్కెదురైంది. తిరుపతిరూరల్ తహశీల్దార్ కార్యాలయం వద్ద దాదాపు 4గంటల పాటు వేచి ఉన్న తహశీల్దార్ కార్యాలయానికి రాకపోవడంతో బాధితులు వెనుతిరిగారు. తమ న్యాయం జరగకపోతే పెద్దఎత్తున అందోళన చేస్తామని హెచ్చరించారు. దాదాపు 10 కోట్ల రుపాయాలు విలువ చేసే భూమికి సంబంధించిన భూ రికార్డులు తారుమారు చేయడం వెనక ఎవరి హస్తం ఉందో తెలియాలన్నారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి, భూ రికార్డుల తారుమారుపై సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని బాధితుడు వెంటకరమణారెడ్డి వాపోయారు.

కాణిపాకంలో భక్తుల ఏర్పాట్లుపై ఈఓ విస్తృత తనిఖీలు

కాణిపాకం, నవంబర్ 22 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక